నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 3 మే 2025 16 పేజీలు


# కరీంనగర్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు




సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి



- వర్గ పోరులో తార స్థాయికి చేరిన విభేదాలు
- పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రసాభాస
- పోటాపోటీగా అధిష్టానికి ఫిర్యాదులు
- అయోమయంలో పార్టీ కార్యకర్తలు

2లో



## ఇందిరమ్మ ఇండ్లు
# 600 చదరపు అడుగులకు మించొద్దు

- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి






## కొడిమ్యాలలో వివాహిత
# దారుణ హత్య



సూర్య కొడిమ్యాల

కొడిమ్యాల మండల కేంద్రంలో వివాహితను దారుణంగా హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. కొడిమ్యాల గ్రామానికి చెందిన ఆవుదుర్తి మమత (35) ను భర్త హత్య చేశారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మృతురాలికి 20 సంవత్సరాల క్రితం ఆవుదుర్తి మహేందర్‌తో వివాహం జరి గింది. గత సంవత్సరం నుండి ఆమెను తన భర్త అయిన ఆవుదుర్తి (మిగతా 2లో)


Sripal Reddy Dasari
Chairman

Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE

IVY CBSE HIGH SCHOOL

30 YEARS OF EXCELLENCE

Bhagath Nagar | Mankammathota | Choppadandi | Vidyanagar | IVY High CBSE

Empowering every student to excel by delivering results that matter !



Mankammathota
Total - 186
Highest Marks - 584
> 550 - 65
500-549 - 80

Siddartha
SSC results.
Excellence for All!

Bhagathnagar
Total - 109
Highest Marks - 581
> 550 - 26
500-549 - 54

Residential Campus
Total - 87
Highest Marks - 573
> 550 - 11
500-549 - 35

Total Strength - 409
Above 550 Marks - 109(27%)
Above 500 Marks - 288(70%)

Choppadandi
Total - 27
Highest Marks - 569
> 550 - 07
500-549 - 10

Bhagath Nagar 92906 69083 | Mankammathota 92905 69083 | Choppadandi 91778 69083 | Vidyanagar 99128 69083 | IVY High CBSE ( A/C Campus ) 90946 12222


Admissions open for 2025- 26

# కరీంనగర్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

**కరీంనగర్ కాంగ్రెసులో వర్గ పోరులో విభేదాలు తార స్థాయికి చేరాయి. ఎంతలా అంటే ఒకరిపై ఒకరు అధిష్ఠానికి పోటాపోటీగా ఫిర్యాదులు చేసేంతలా... ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఇరువర్గాల మధ్య విభేదాలు బయట పడ్డాయి. జిల్లాలో ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు... నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్‌కు మధ్య అంతర్గ తంగా కొనసాగుతున్న విభేదాలు పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బహిర్గతం అయ్యాయి.**







తాను నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాలకు అడ్డుపడుతూ..నియోజకవర్గంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివిధ సందర్భాల్లో తన మనసులోని మాటలను కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ బయటపెట్టారు.గత కొంత కాలంగా మంత్రి పొ న్నంకు నియోజ కవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ మధ్య కొనసాగుతున్న విభేదాలు పార్టీ సంస్థాగత సమావేశంలో ఏఐసీసీ ఇన్చార్జి ఎదుటే కుమ్ములాటకు దిగడంతో అది కాస్త అధిష్ఠానంకు ఫిర్యాదు చేసే వరకు వెళ్ళింది. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్లో ఆది నుంచి ఐక్యత లోపించింది అనడానికి ఇది మంచి ఉదాహరణ .. కరీంనగర్ కాంగ్రెస్ ఒకవైపు పొన్నం, మరో వైపు శ్రీధర్ బాబుల ఆధిపత్యం కొనసాగుతు ండగా ఎవరి దిక్కు ఉండాలో తెలియక క్యాడర్ అయోమ యంలో పడిపోయిన సందర్భాలు అనేకం... ఇందులో భాగంగా కార్పొరేషన్ చైర్మన్ నియామకాల్లో మంత్రి శ్రీధర్ బాబు అనుచర ులను నియమించడంతో... కరీంనగర్ జిల్లా ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమాచారం లేకుండా కార్పొరేషన్ చైర్మన్ నియామకాలు జరిగాయని వాపోయారు.నాటి నుండి కాంగ్రెస్ లో కొనసాగుతున్న వర్గపోరు నేడు తీవ్ర స్థాయికి చేరుకుంది. ఇదిలా ఉండగా కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న సీనియర్ నేత మంత్రి పొన్నం ప్రభాకర్ పై కుట్రపూరితంగా వ్యవహరిస్తూ లేనిపోని చేస్తున్నారని పురుమల్ల శ్రీనివాసును కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలని కరీంనగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు, మాజీ ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేశారు.జిల్లా అధ్యక్ష పదవి సైతం పలువురు పోటీపడు తుండగా పొన్న ప్రభాకర్ ఒక వైపు... శ్రీధర్ బాబు మరోవైపు కొందరికి మద్దతు తెలుపుతూ ఉండడంతో డిసిసి అధ్యక్షుడు ఎన్నిక సమస్యా త్మకం అవుతుంది . ఇంత జరుగుతూ ఉంటే సామాన్య కార్యక ర్తలు మాత్రం పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మా లాంటి వారికి ఎలాంటి సహాయం అందించడం లేదని,కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికే పట్టం కడుతున్నారని...ముఖ్య నాయకుల మధ్య వర్గ పోరు మా లాంటి వారికి నష్టం చేకూరు స్తుందని...మమ్ములను పట్టించుకునే వారు లేరని వాపోతు న్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్ఠానం వర్గ పోరుకు స్వస్తి పలకాలని కోరుతు న్నారు.ముందు ముందు అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్చార్జి మంత్రుల నుంచి లబ్ధిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

**- 5 నుంచి 20వ తేదీవరకు..**

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లా కొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %ఆ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని మండలాల్లో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. 10 వేల 568 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు సంబంధించి విచారణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని, పేదలలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. ఈ నెల 4న జరిగే నీట్ పరీక్షల కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో 2975 మంది నీట్ పరీక్ష రాస్తున్నట్లు వివరించారు.ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్,జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో వివాహిత దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

మహేందర్, అత్తమామలు ఆవుదుర్తి వజ్రవ్వ, లక్ష్మణ్ , మరదులు అయిన ఆవుదుర్తి అనిల్, ఆవుదుర్తి వెంకటేష్ లు ఆస్తి తగాదాల విషయంలో, మమతను కట్న కానుకలు తీసుకు రాలేదని, సంతానం లేదని మానసికంగా వేధించడమే కాకుండా తన వల్లనే ఆస్తి తగాదాలు జరుగుతున్నాయని నిందించేవారు అని తెలిపారు. అయితే ఇట్టి తగాదాల విషయంలో తన భార్యను చంపాలని నిర్ణయించుకుని కొడిమ్యాలలోని వారి ఇంటికి తీసుకొని వచ్చి తేదీ 26.04.24 రోజున హత్య చేసినారు.కానీ మమత యొక్క తల్లిదండ్రులకు తన భార్య కనబడటం లేదని తేది 26/04/2025 నాడు తెలుపగా, వారు వెతికి తేదీ 28 /04/2025 రోజున కరీంనగర్ వన్ టౌన్ పిఎస్ లో దరఖాస్తు ఇచ్చి, మహేందర్ ను అతని తల్లిదండ్రులను మమత యొక్క జాడ గురించి నిలదీయగా వారు మాట దాటవేస్తుండడంతో అనుమానంతోని తేదీ 02/05/2025 రోజున తాళం వేసిన కొడిమ్యాలలోని వారి ఇంటిని తనిఖీ చేసి చూడగా అందులో మా అల్లుడు మహేందర్ తన కూతురు మమతను హత్య చేసి ఉండడం చూశానని మమత యొక్క తల్లి రాచకొండ పద్మ ఫిర్యాదు ఇవ్వగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య, వీణవంక



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేస్తాం అని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా శుభపరిణామం అని, వారికి మనస్ఫూర్తిగా యావత్ తెలంగాణ, భారతదేశ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలుపుతూ వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ఆదిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వినోద్, రవీందర్, భాస్కర్, ఇదునూరి కుమార్, ఉడుత కుమార్, దామోదర్, గోపి, ప్రశాంత్, సదానందం, నాగరాజు, సమ్మయ్య, కోరుకంటి రాజు, రాజబాబు, సురేష్, విజయ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకై ధర్నా, రాస్తారోకో

సూర్య, వీణవంక

ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేరు లేదంటూ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలోని వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో తమకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలంటూ ప్రజలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం నాలుగు వందల మంది దరఖాస్తు చేసుకున్నారు. కోర్కల్ గ్రామానికి కేవలం 18 ఇళ్లు మంజూరయ్యాయి. దీంతో అధికారులు సర్వే నిర్వహించి 18 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై కమిషన్ లు తీసుకొని అనర్హులకు జాబితాలో చోటు కల్పించారంటూ రోడ్డెక్కి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు

## రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో రాజీవ్ యువ వికాస పథక%ం% దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలన కార్యక్రమం జరుగుతుందని హుజురాబాద్ మండల పరిషత్ అధికారిని తూర్పాటి సునీత తెలిపారు. హుజురాబాద్ మండలంలో రాజీవ్ యువ వికాస పథకం కోసం 1724 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను గ్రామాల వారీగా కార్యదర్శులు తనిఖీలు చేస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తుతో జతచేసిన పత్రాలను కార్యదర్శులకు చూపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించడం జరుగుతుందని దరఖాస్తుదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె అన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 3 మే 2025 3


# ప్రజలకు మరింత చేరువగాకే వారంలో మూడు రోజులు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం

- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య,ఇల్లంతకుంట**

ప్రతి వారంలో మూడు రోజులు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా,వాటిని తక్షణమే ఎమ్మెల్యే, కలెక్టర్ లు కలిసి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రీచ్ ది అన్ రీచ్డ్ అనే థీమ్ తో ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను తయారు చేయించి ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచామని, ఈ యాప్‌ను నియోజకవర్గంలోని 2.28 లక్షల మంది ఓటర్ల



ఐడీకి అనుసంధానం చేయించామని వెల్లడించారు. ఓటర్లు తమ సమస్యలను నేరుగా ఈ యాప్‌లో అప్‌లోడ్ (నమోదు) చేసుకుంటే వాటిని అధికార బృందం పరిశీలించి పరిష్కరిస్తుందని వివరించారు. పరిష్కారాలను, ఇతరత్రా సమాచారాన్ని నోటిఫికేషన్ల ద్వారా ఆయా ఫిర్యాదుదారులకు పంపిస్తారన్నారు. ప్రజలు తమ ఇంటి నుంచే తమ సమస్యను విన్నవించుకునే అవకాశం దాని స్టేటస్ తెలుసుకునే అవకాశం కల్పించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను డిజైన్ చేసి యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పోలీస్, తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతారం గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్ మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితర అంశాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, తదితర రెవెన్యూ, పంచాయితీరాజ్, సెస్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో తంగళ్లపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ను కనబరిచినందుకు గాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. మండేపల్లి మోడల్ స్కూల్లో చదువుతున్న ఎం.అక్షయ 573, కె ప్రణయ్ 560, బి శ్రీవిద్య 560, టి సిరి 559, హర్ష వీణ 551,గౌతమి 550 మార్కులు సాధించారు. పదిలో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ ఐఐటి, నీట్ లక్ష్యంగా కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.విఠల్, ఉపాధ్యాయులు ఆర్ రమేష్, మొహమ్మద్ హనీఫ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ రుణాలకు ఇంటర్వ్యూలు

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలను శు క్రవారం ఎంపీడీఓ నటరాజ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం మండలంలోని గ్రామాల వారిగా ఈ నెల 6వ తేది వరకు దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్,యూనియన్ బ్యాంక్ అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన విలాసాగర్ విద్యార్థులు

- సన్మానించి అభినందించిన గ్రామస్తులు

**సూర్య, బోయినపల్లి**

కలలు సాకారం చేసుకోవాలనే పట్టుదలతో చదివి పదవతరగతి ఫలితాల్లో మెరిసిన బోయినపల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలోనే ఆదర్శంగా నిలిచారు .గ్రామస్తులు, ఉపాధ్యాయులు , గ్రామ యువకులు శుక్రవారం ఈ మేరకు ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా హెచ్ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి మొత్తం 22 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఐదు వందలకు పైగా మార్కులు 8 మంది కి వచ్చాయని, 450 నుండి 500 లోపు 7వరికి ,400 నుండి 450 లోపు ఆరుగురికి 399 ఒకరికి మార్కులు వచ్చినాట్లు



ఆయన చెప్పారు . విద్యార్థులు మంచి పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగించి, పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు తెచ్చి పాఠశాల పేరును మండలంలో మారుమోగించారని, గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల పట్టుదలతో విజయవంతం వైపు కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. ఐది ఈడు పిల్లలను ప్రైవేటు పాఠశాల కాకుండా, ప్రభుత్వ పాఠశాలకు పంపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ గ్రామస్తులు కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. గంగాధర శివాని 559, గంగాధర కావ్య 543, పొన్నం కీర్తన 536 గొట్ల శివాని 534 ముదిగంటి అక్షిత 526 అమ్మిగల్ల రచన 521 ,చిలువేరు వైష్ణవి 519, ధూమాల మయూరి 518 మార్కులు సాధించడంతో వారిని పూలమాలలతో సన్మానించి జ్ఞాపకాలు అందజేసి ఉపాధ్యాయులను సైతం ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, సుంకపాక చక్రవర్తి, వెంకట్ తోపాటు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వెంకట హనుమాన్, మధుసూదన్ ,మోహన కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి కి ఇల్లంతకుంట

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై వినతి

**సూర్య, ఇల్లంతకుంట.**



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇల్లంత కుంట మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వారి సమస్యలపై మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు.గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎమ్మెల్యే కు వివరించారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రకారంగా ఉద్యోగ భద్రత కల్పిస్తూ నాలుగు నెలల నుండి ఆగిపోయిన వేతనాలను ఇప్పించాలని కోరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిషనర్ కు ఫోన్ లో మాట్లాడగా స్పందించి వేతనాలు రాని విషయం వాస్తవమేనని త్వరలోనే పరిష్కరిస్తామని కమిషనర్ కార్యాలయం నుండి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు , మమత, మండలఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామదేవతలను కుటుంబ సభ్యులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి, ముత్యాల పోచమ్మ, దుర్గమ్మ, ఇందూరి పోచమ్మలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామదేవతల



ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగాపండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారన్నారు. అనంతరం నాయకులు దుర్గమ్మ వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్, నాయకులు సామ మోహన్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, బైరి గంగమల్లయ్య, తర్రె లింగం, పూదరి మహిపాల్, ఆకుల గగన్, శ్రీకాంత్, శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న సీనియర్ కార్యకర్తను పరామర్శించిన చల్మెడ

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లావుడ్య మోహన్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ ఆరోగ్య పరిస్థితిని ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల
శనివారం 3 మే 2025 4


## పద్మశాలీలు వివిధ రంగాలలో ఉన్నత పదవులు చేపట్టిన వారికి ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**

పద్మశాలికులోన్నతి సంక్షేమ సంఘం ,యువత ఆధ్వర్యంలో శు క్రవారంకోరుట్ల పట్టణంలోని పద్మశాలీలు వివిధ రంగాలలో ఉన్నత పదవులు చేపట్టిన సందర్భంగా సంఘ పక్షాన వారిని ఘనంగాసన్మానించడం జరిగింది. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 2nd వైస్ డిస్టిక్ గవర్నర్ గా గెలుపొందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక చంద్ర ప్రకాష్ అలాగే లయన్స్ క్లబ్ మైక్రో కేబినెట్ మెంబర్ ఆడెపు మధు, కోరుట్ల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా గెలుపొందిన



న్యాయవాది కస్తూరి రమేష్ ,కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది చింతకింది ప్రేమ్ కుమార్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోనె రాజేష్ ఖన్నా , కోరుట్ల కెమెరా క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ తడుక సత్యనారాయణ, అతి పురాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తగా ఎన్నికైన కటుకం దివాకర్ లనుసన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ టి ఆర్ పి ఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్ ,గడ్డం మధు , ముల్క ప్రసాద్, ముంబై సంఘ ఉపాధ్యక్షులు జిల్లా శేఖర్ ,ఆడెపు నరేష్ , టీచర్ కైరంకొండ , ఎంబేరి సత్యనారాయణ , నల్ల రమేష్ తడుక రాజేంద్రప్రసాద్, సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్, గాజుల మధు, యువత కోశాధికారి రుద్ర విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

**- డీఆర్డీఏ పీడీకి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఉపాధి హామీ పథకంలో పనిచే స్తున్న మాకు గత నాలుగు నెలలు గా జీతాలు చెల్లించ చక పోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగిత్యాల పిడి రఘు వరణ్ కు గడ్డం రమేష్ ఆధ్వర్య ంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. పీడీ స్పందిస్తూ సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానని తెలియజేశారని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సాధ్వినియో గం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, కుంటల్లో బాధ్యతగా పనిచేయిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవపోవ డం దారుణమన్నారు.ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకుని వెంటనే వేతనాలు చెల్లించాలని రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజా గౌడ్, గోనపల్లి మహేష్ , లక్ష్మన్, తిరుపతి , రేవతి , జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ జన్మదిన వేడుకలు



**సూర్య మెట్‌పల్లి**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రిం ట్ మీడియా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీ మ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్ర మం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాల యంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యు జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్ సహాయ కార్య దర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్య వర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్,కుర్ర రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, ఏనుగందుల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో గల మాతా ధన లక్ష్మిదేవి సన్నిధిలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించ బడును. అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించ గలరని ఆలయ నిర్వాహకులు కోరారు. దేవాలయము సప్తమ బ్రహ్మోత్సవములు ఈ నెల 8 నుండి 12 వరకు జరుగునని, అందులో భాగంగా 11వ తేదీ ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము జరుగునని తెలిపారు. భక్తులు పోసిన ఒడి బియ్యాన్ని అన్న ప్రసాదంలో వినియోగించబడునన్నారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగుతాయని, దీనికి ఎలాంటి రుసుము లేదు అన్నారు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. రవాణా సౌకర్యం కలదు. అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరన్నారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్.వద్దగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులుచిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొద్నాల లత, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, సంధ్య, పద్మావతి, భారతి, సమన, లక్ష్మి పాల్గొన్నారు.

## నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో శుక్రవారం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మైనార్టీ సోదరులు బారి ర్యాలీని నిర్వహిం చారు. పట్టణంలోని శికారి పెట్రోల్ పంపు నుండి ఆర్డీవో కార్యాల యం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయ కులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణల చట్టం రాజ్యాంగ విరుద్ధం అని ఈ చట్టం ద్వారా ముస్లిం ప్రజానీ కాన్ని, ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు ,ఇస్లాం ధార్మిక వ్యవస్థకు అలాగే ఇస్లాం ధార్మిక ఆస్తులైన మస్జీద్,మదర్సాలు,దర్గాలు,ఖబ్రస్తాన్,ఇస్లాం సామా జిక సేవ సంస్థలకు అన్యాయం జరుగుతుంది అని ఇలాంటి నల్ల చట్టాలను ముస్లిం సమాజం ఎప్పటికి సమతించారు అని అన్నారు. అలాగే ఈ నల్ల చట్టాలను ప్రభుత్వం రద్దు చేసే వరకు ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తూనే ఉంటామని అన్నారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేసి పాత వక్ఫ్ బోర్డ్ చట్టలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షిల హై స్కూల్‌లో రికార్డు స్థాయిలో ఎస్సెస్సి ఫలితాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో గల తక్షిల హై స్కూల్ విద్యార్థులు ఇటీవల వెలువడిన ఎస్సెస్సి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భం గా పాఠశాల టాపర్లకు హృదయపూ ర్వక అభినందనలు తెలియజేస్తూ వారిని శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు జొన్నల శశాంక్ - 579, అద్వైతనన్య - 570, వర్ష - 556, సంజన - 554, యశస్విని - 548, సందీప్ - 544, శరణ్య - 534, వైశాలి - 528, క్షేత్ర శ్రీ - 526, వైష్ణవి - 526, సిద్ధార్థ - 514, సాయి హర్షిత్ - 506, సాయిష్ - 500 40% మంది విద్యార్థులు 600కి 500 మార్కులకు పైగా సాధించారని, ఇది విద్య ప్రయాణంలో ఒక కొత్త మైలురాయిని సూచిస్తుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ జగన్ మోహన్ తెలిపారు. ఈ విజయం మా పై విద్యను విలువలతో విద్యార్థి సమగ్ర అభివృద్ధి కోసం పట్టుదల తో చేయాలిసిందే అని నిరూపితం అయ్యిందని సందర్భం గా పోషకులకు ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని హనుమాన్ దీక్షాపరుని మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని నటరాజ్ చౌరస్తాలో శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీకొని కృష్ణమూర్తి అనే హనుమాన్ దీక్షాపరుడు మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హనుమాన్ దీక్షపరుడు యు టర్న్ తీసుకునే క్రమంలో నిజామాబాద్ వైపు నుండి జగిత్యాల వస్తున్న బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి . ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటా హుటిన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుం డగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఇబ్రహీంపట్నం జడ్పిహెచ్ఎస్ గోధూర్ పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆరు నుండి 9వ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరము మండల విద్యాధికారి బండారి మధు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు గురుకుల పాఠశాలలో చదివే ఏ విద్యార్థి అయినా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపినారు. కావున మండలంలోని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యతలను పెంపొందించడానికి తోడ్పాటు అందిం చాలని కోరారు. ఇట్టి వేసవి శిక్షణ శిబిరము లో వేద గణితము స్పోకెన్ ఇంగ్లీష్ యోగ స్పోర్ట్స్ బేసిక్ మ్యాథమెటిక్స్ నేర్పించబడును కావున సద్వినియోగం చేసుకొగలరు. ఇట్టి ప్రారంభోత్సవంలో గోధూర్ గ్రామ మాజీ సర్పంచ్ సోమా ప్రభాకర్, ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వర్ జగన్ రావు, గ్రామ ప్రముఖులు ప్రముఖ అడ్వకేట్ కోటగిరి వెంకటస్వామి, ఏ ఏ పి సి చైర్పర్సన్ వోల్లాల సునీత, బండి రాజేష్, బురం సంజీవ్, బొమ్మన చిన్నయ్య, గుర్రాల ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం కస్తూరిబా కేజీబీవీ పాఠశాల ఎస్ ఎస్ సి ఫలితాలలో 600 గాను 542 మార్కులు సాధిం చి కూల్ టపర్గా తీసినం దుకు స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష డీఈవో అన్నపూర్ణ చేతుల మీదుగా చిరు సన్మానం చేశారు. ఇంటర్లో 1000/ గాను 971 టాపర్ గా నిలిచిన మమతను కూడా సత్కరించారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 3 మే 2025 5


## నిబంధనలకు తూట్లు..అధిక లోడుతో మట్టి రవాణా

**- రైతుల కోసం వేసిన రోడ్డు ధ్వంసం - గ్రామ మేలు కోరే యువకులు ఎందుకు అడ్డుకోవటం లేదు**
**- లారీలు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆందోళన**

**సూర్య - పెద్దపల్లి రూరల్**
పెద్దపల్లి నుండి రాఘవపూర్ గోదాముల గుండా దేవునిపల్లి వెళ్లే దారిని రైతుల సౌకర్యార్థం నానా తంటాలు పడి వేయించారు . నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో మట్టి సరఫరా చేస్తున్న లారీల వల్ల తారు రోడ్డు దెబ్బతిందని రాఘవపూర్ గ్రామస్థులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. రాఘవపూర్ ఊరి బయట నుండి ప్రజల కోసం అప్పటి సర్పంచ్ ఆడెపు వెంకటేష్ విజ్ఞప్తి మేరకు తమ భూములు రోడ్డు కోసం ఇచ్చామని పలువురు ఎస్సీలు వాపోయారు. దెబ్బతిన్న రోడ్డు గురించి మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం తారు రోడ్డు చెదిరిన ప్రాంతాలు, కుంగిన కలవర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంఘం నాయకులు చిలుముల సంజీవ్, కుమ్మరి తిరుమల్, కుమ్మరి అంజయ్య, పలువురు గ్రామస్థులతో కలిసి మాజీ సర్పంచ్ వెంకటేష్



మాట్లాడుతూ ఇటుక బట్టీలకు మట్టిని తరలించడానికి మేము వ్యతిరేకం కాదని, వేరే మార్గం ఉన్నా గ్రామంలో నుండి రవాణా చేయడం వల్ల ఇటీవలే వేసిన తారు రోడ్డు పగుళ్ళు బారి చెడిపోయిందన్నారు. రోడ్డు మార్గంలో ఉన్న సీసీ కల్వర్టు ధ్వంసమై కుంగి ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కల్వర్టు కూలితే వ్యవసాయ పనులు, ఇతర మార్గాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. నిబంధనల మేరకు పనులు చేసినా ప్రశ్నించిన గ్రామ యువకులు, రాజకీయ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో లారీల్లో మట్టిని తరలిస్తే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. తాను ప్రజల కోరిక మేరకు ప్రశ్నిస్తున్నానని, అధికారులు రోడ్డును, కల్వర్టు సందర్శించి పరిశీలించాలని డిమాండ్ చేశారు. మట్టి రవాణాదారుల వెనుక ఎంతటివారున్నా వదిలేది లేదన్నారు. సామర్థ్యానికి మించి రోడ్డుపై మట్టి లారీల రవాణా ఆపాలని, చెడిపోయిన రోడ్డు, కలవర్టులను మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున రోడ్డుపై నిరవధిక ధర్నా చేస్తామని హెచ్చరించారు. కాగా తమ భూములకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని అప్పటి సర్పంచ్ హామీ మేరకు మా భూములు ఇచ్చామని ఎస్సీలు వాపోయారు. అక్రమ రవాణా ఆపకపోతే రోడ్డుపై మా భూముల్లో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.

## పెద్దంపేట, మంగళపల్లె గ్రామస్తులకు సర్టిఫికెట్లు నిరాకరణ

**- కలెక్టర్ ఆదేశాలు అని చెబుతున్న రెవెన్యూ అధికారులు - సింగరేణి భూవివాదం నేపథ్యంగా సర్టిఫికెట్లు నిలిపివేత**

**సూర్య, సెంటినరీ కాలనీ 01 :**
సింగరేణి పరిధిలోని పెద్దంపేట మంగళపల్లె గ్రామ ప్రజలు తీవ్ర మనోవేదనతో రోజులు గడుపుతున్నారు. రామగిరి మండల రెవెన్యూ శాఖ అధికారులు కులం, ఆదాయం, నివాసం, ఓబీసీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దరఖాస్తులను తిరస్కరిస్తూ, వెంటనే ప్రశ్నిస్తే కలెక్టర్ ఆదేశామని చెబుతున్నారని ఆయా గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థుల ఉన్నత విద్యకు అవసరమైన సర్టిఫికెట్లు లేక విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెద్దంపేట గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని ఎంబిబిఎస్ పూర్తి చేసి పీజీ నీట్ కు దరఖాస్తు చేయాలనుకుంటోంది. మరో యువకుడు గేట్ ఉత్తీర్ణుడై ఐఐటీ, ఎన్ఐటీ ఎంటెక్ కోసం సన్నద్ధమవుతున్నాడు. కానీ అవసరమైన ఆధార సర్టిఫికెట్లు లేక ఎటు



వెళ్ళాలో తెలియని స్థితిలో వారు మనోవేదనకు గురవుతున్నారు. ఇది మా భవిష్యత్తుకు సంబంధించిన విషయంలో ప్రభుత్వమే అడ్డుగా నిలవడం బాధాకరం," వారు అంటూ వాపోతున్నారు. గ్రామస్థులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అధికారులు మీ గ్రామానికి సర్టిఫికెట్లు ఇవ్వొద్దని కలెక్టర్ ఆర్డర్ ఉందని చెప్పడంతో వారు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అంతేగాక, సింగరేణి కంపెనీ ఇంకా నష్టపరిహారాలు ఇవ్వకముందే మీరు భూములు ఖాళీ చేయాలి అంటూ రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ మాజీ ఎంపిటిసి మొలుమూరి శ్రీనివాస్ స్పందిస్తూ, మంత్రి శ్రీధర్‌బాబు నియోజకవర్గంలోనే ప్రజలకు న్యాయం జరగకపోతే మరెక్కడ జరుగుతుంది? ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలి," అని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయంలో నాయక్ జరిగే న్యాయం జరిగే వరకు పోరాడతామని, అవసరమైతే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ విషయంపై రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ను వివరణ కోరగా స్థానికంగా ఉండని వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఇక్కడ ఉండి వెళ్లిపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని తెలిపారు.

## కాంగ్రెస్ యువత మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను నిలువునా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల యువత అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారి ధాన్యం కాంటాల విషయంలో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కేంద్రాల్లో ఒక్కొక్క క్వింటాల్ కు నాలుగు కిలోల నుండి పది కిలోల వరకు తరుగు పేరిట కటింగ్ చేసి రైతులను కేక్



కట్ జేసి తిన్నట్లు కోసుక తిన్నారని ఆరోపించారు. నాయకుల దగ్గరికి వచ్చి అప్పటి బాధిత రైతులు బోరున విలపించిన పట్టించుకోని నాయకులు ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో తిరగడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ యాసంగి పంటతోపాటు గత మూడు పంటల వరి ధాన్యం సమయంలో రైతు వద్ద నుండి గింజ కటింగ్ లేకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్న విషయం మీకు తెలియదా అంటూ ఎద్దేవ చేశారు. యాసంగి లో పండించిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే విజయరమణారావు రైస్ మిల్లుల యాజమాన్యంతో మాట్లాడుతున్నారని అది రైతులకు నష్టం కాకుండా ఉండే రీతిలో ప్రయత్నం జరుగుతుందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, మద్దతు ధర అందిస్తూ, బోనస్ అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఎమ్మెల్యే విజయ రమణారావు అధికారంలో ఉన్నన్ని రోజులు నియోజకవర్గంలో ఏ రైతుకు నష్టం జరగదని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు అధికారులు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం రోజున బోర్డ్ ఆఫ్ ఇంట ర్మీ డియట్ ప్రత్యేక అధికారు లు, పరిశీలకులు కె. వసుంధర దేవి మరియు పెద్దపెల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి.ఐ.ఈ.ఓ) డి.కల్పన స్థానిక ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పెరుగుదల, ప్రస్తుతం జరగబోయే సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన బోర్డు రూపొందించిన 20 రోజుల కార్యచరణను తక్షణమే అమలు చేయవలసిందిగా అధ్యాపకులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలను విజయవంతంగా కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.గీతవాణి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా శ్రీనివాస్

**సూర్య ఎలిగేడు**
మండలం లోని దూళి కట్ట గ్రామం లో శుక్రవారం గ్రామస్థులు, యువకులు గౌతమ బుద్ధుని ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ దేవ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వారు కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా బాలసాని పర్శరాం



గౌడ్, గౌరవ సల హదారుడి గా మాజీ సర్పంచ్ పడాల పరశురాములు గౌడ్, మాజీ ఎం పి టి సి గోల్లే భూమేష్, ఇరుగురాల తిరుపతి, ఉపాధ్యక్షులుగా అట్టే పల్లి కనకయ్య, పోల్సని పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కొక్కిరాల దామోదర్ రావు, మారం కొమురయ్య, కార్యవర్గ సభ్యులుగా దేవ రామ్, భూసారపుఅనిల్, సురేష్ ,తిరుపతి ,రాజయ్య, ఎస్ రాజయ్య, దీకొండ తిరుపతి, సంకనపల్లి రాజయ్య, భూసారపు అనిల్ ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## మే 6న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 6న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. మేడ్చల్ లోని కేవల్ గ్రూప్ సర్వీసెస్ లో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు18-35 లోపు, ఉండాలని తెలిపారు. ఈ పోస్టుల భర్తీ కోసం మంగళవారం రోజు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ 225 లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి ఉన్నవారు ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 7093172221, 709317222 8985336947 నందు సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

**- శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు**

**సూర్య మంథని**
భారతదేశంలో సనాతన ధర్మాన్ని గురించి ప్రబోధించిన శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మంథని లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఆది శంకరాచార్యుల ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామివారికి నిత్య రుద్రాభిషేకం నిర్వహిస్తూ భక్తులు శ్రీ సూక్తం, నమకం, చమకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు దుద్దిళ్ళ మారుతి శర్మ, ఒజ్జల గణేష్, నల్లగొండ మదన గోపాల్ అలాగే ఆలయ పూజారి దహగం రమేష్, వేద పాఠశాల విద్యార్థులు శ్రీ నందన్, చైతన్య, శ్రీవత్సవ, సుమేధ, ప్రసాద్, అశ్విన్ లతోపాటు నల్లగొండ వెంకటేష్ శర్మ, నల్లగొండ హరికృష్ణ, కొల్లారపు దత్తు శర్మ, యజ్ఞంభట్ల శ్రీపాద్, మహావాది శివ, నచ్చుగారి సృజన్, దేవల్ల శైలేష్, గడ్డం రామకృష్ణ, అలాగే సాయంత్రం మంథని పట్టణ పురవీధుల గుండా భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుకూలంగా కార్మికుల కూలి నిర్ణయించాలి

## - సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా సిరిసిల్లలోని పవర్లూమ్ ఆసాములు కార్మికులకు కూలి నిర్ణయించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో జరిగిన పత్రికా సమావేశంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవిమాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పవర్లూమ్ కార్మికులను,ఆసాములను విస్మరిస్తూ యజమాన ులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటు ందని ఆరోపించారు. అందులో భాగంగానే గత ప్రభుత్వ హయాంలో నాలుగు సంవత్సరాల క్రితం బతుకమ్మ చీరలకు ఇచ్చినకూలినే మళ్లీ మహిళా శక్తి చీరలకు కూడా కార్మికులకు ఆసాములకు కలిపి 11 రూపాయలు ఇవ్వాలని చెప్పడం చాలా దుర్మార్గమన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వ హయంలో సిరిసిల్లలోని ఉత్పత్తి అవుతున్న బతుకమ్మ చీరల్లో యజమానులు




చాలా లబ్ధి పొందారని,ప్రస్తుత ప్రభుత్వం ఎన్నోసార్లు అసెంబ్లీ సాక్షిగా స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటనలు చేశారని గుర్తు చేశారు.ఆ విషయాన్ని మరిచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యాజమాన్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ పవర్ రూమ్ కార్మికులు ఆసామల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,దానిలో భాగంగానే గత నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న కూలీనే ఇప్పుడు కూడా ఇవ్వాలని చేనేత జౌళి శాఖ అధికారులు నిర్ణయం తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. అవసరమైతే యజమానులకు వచ్చే లాభాలలో నుండి రెండు రూపాయలు తగ్గించి కార్మికులకు ఆసాములకు చెందే విధంగా ప్రస్తుత ప్రభుత్వము,చేనేత జౌళి శాఖ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు రావలసిన 10% యార్న్ సబ్సిడీ ఇవ్వకుండా యజమానులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించడం చూస్తా ఉంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము ఎవరి వైపు ఉందో స్పష్టంగా తెలుస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వము, చేనేత జౌ లి శాఖ అధికారులు అవసరమైతే యజమానులకు వస్తున్న లాభాల్లో నుండి రెండు రూపాయలు తగ్గించి అయినా ఇందిరా మహిళా శక్తి చీరలు ఉత్పత్తి చేస్తున్న కార్మికునికి ఒక మీటరుకు ఆరు రూపాయలు, ఆసాములకు ఏడు రూపాయలు ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీ నియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సంఘం అధ్యక్షులు అజ్జ వేణు, గాజుల లింగం, జంగం జనార్దన్, సదానందం, రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సెమిస్టర్ విడుదల

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలను ఇంచార్జ్ ప్రిన్సిపల్, అధికారి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జీ.శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నల్ల మనోజ్ కుమార్, సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రజనీ దేవి, సూపర్ అండి రామ్ రెడ్డితో కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం పీజీ కోర్సులలో ఇంగ్లీష్ ఆంగ్లం, తెలుగు, ఎంకం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం , బాటనీ, జంతు శాస్త్రం ఇలా మొత్తం కోర్సులలో 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల వాట్సాప్ గ్రూప్ లింక్ ద్వారా చూసుకోవచ్చు అన్నారు.

# సీతారాముల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆది, చల్మెడ

**సూర్య కథలాపూర్**



మండలంలోని దులూరు గ్రామంలో శు క్రవారం శ్రీ సీతా రాముల స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు, ఏనుగు మనోహర్ రెడ్డి లు వేర్వేరుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ధర్మ కర్తలు డా: ఆకుల లక్ష్మి నారాయణ - ఆండలమ్మ దంపతులు నాయకులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులకు వేగ్యారపు శ్రీహరి దంపతులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోపిడి ధనంజయ రెడ్డి,అజీమ్, గుండారపు సౌజన్య - గంగాధర్, మామిడి పెల్లి రవీందర్, కిరణ్ రావు, మేడిపల్లి రాజ రెడ్డి, చీటి విద్యా సాగర్ రావు, గంగం గంగారెడ్డి, మల్యాల రమేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఆకట్టుకున్న రామకృష్ణ విద్యార్థుల సిగ్నేచర్ డే వేడుకలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల కోరుట్లలో 2022- 2025 బ్యాచ్ బీఎస్సీ విద్యార్థులు సిగ్నేచర్ దేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి వారి యొక్క స్నేహం కలకాలం వర్ధిల్లాలని, ఎవరు ఏ స్థాయిలో ఉన్నా కూడా కష్టాల్లో, సుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవాలని ఒకరి సంతకాలని ఒకరు తీసుకున్నారు.

# మండల టాపర్ విద్యార్థికి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొడ్డుపల్లి రక్షిత 568 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్ సాధించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆన్లైన్ మెమో లు అందించారు.

# సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తేవాలి

## - సిపిఐ 19వ మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య చిగురుమామిడి.**




చిగురుమామిడి కమ్యూనిస్టు కంచుకోటలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఐ పార్టీ 19వ మహాసభకు చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సిపిఐ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మారెడ్డి మూడవసారి ఎన్నికయ్యారు. మండల సహాయ కార్యదర్శిగా ఓగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద సదాశివ, చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి వెంకటేష్,కోశాధికారిగా రేకొండ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డితోపాటు మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,పొన్నగంటి కేదారి మాజీ జెడ్పిటిసి అందే స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,గోలి బాపు రెడ్డి,అందే చిన్నస్వామి,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,తెరాల సత్యనారాయణ, వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శిలు,పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున మహాసభలో పాల్గొన్నారు.

# నేడు హుజూరాబాద్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజూరాబాద్**

ఈనెల 3వ తేది శనివారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ ఫీడర్ పరిసర ప్రాంతాల్లో మరమ్మత్తు పనులు ఉన్న దృష్ట్యా పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజూరాబాద్ టౌన్ ట్రాన్స్ కో ఏఈ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని, హుజూరాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్, విద్యానగర్, గాంధీ నగర్, కాకతీయ కాలనీ, ఓల్డ్ ఎక్స్చేంజ్, పాత సూపర్ బజార్ ఏరియా ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

# అగ్రికల్చర్ కాలేజీ తరలిస్తే ఉద్యమాలు చేపడతాం

## - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అగ్రికల్చర్ కాలేజీ తరలిస్తే ఉద్యమాలు చేపడతాం అని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ హెచ్చరించారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల నగర్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ ధర్మపురి మండలం స్తంభంపల్లి గ్రామం దగ్గరలో 75 ఎకరాలు అగ్రికల్చరల్ కాలేజీకి కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ధర్మపురి నియోజకవర్గానికి కేటాయించిన అగ్రికల్చర్ కాలేజీని మానకొండూరు నియోజవర్గానికి తరలించే ప్రయత్నం చేస్తూ ఉన్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగిత్యాల జిల్లా లోని స్తంభంపల్లికి కేటాయించిన కాలేజీ కి బడ్జెట్ కేటాయించి , కాలేజీ నిర్మాణం కోసం ముందడుగు వెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అగ్రికల్చర్ కాలేజీ తరలిస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ విష్ణు , సాయికిరణ్ , సర్వీస్ , నవదీప్ , తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని, బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతో పాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని, అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు కానీ మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలు, ప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది న్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య, ఆరెల్లి శ్రీనివాస్,ఎండీ షఫీ, కంకణాల సురేందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, మురహరి గోపాల్, తడిగొప్పుల రమేష్, వలసాని సునీల్,ఇంగ్లీ రమేష్, చదువు సాయిరెడ్డి, చిట్ల శ్రీనివాస్, మేకల మురళి, మర్రి చుక్కాల్ రెడ్డి, ఇరువాల రమేష్, పుట్ట శ్రీధర్, స్వామి దాస్, పల్లబోయిన వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్షుల దాహార్తి తీర్చడం కోసం చిన్నారుల ఆత్రుత

**సూర్య - కథలాపూర్**



మండుతున్న ఎర్రటి ఎండలకు మూగజీవాలకు నీరు దొరకని పరిస్థితి ఎదురౌతున్న క్రమంలో చిన్నారులకు ఓ ఆలోచన తట్టింది. వేసవి సెలవుల్లో తన ఇంటి వద్ద ఉంటున్న చిన్నారులు పక్షులు, కోతులను గమనిస్తూ వాటికి నీరు లేదని గమనించారు. మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో చిన్నారులు మొలిగె నందన సుధ, హాస్మిత్, చెర్రీ లు డబా పై ఓ తొట్టిని ఏర్పాటు చేసి ప్రతి రోజు అందులో నీరు నిలువ అందేలా చూసుకుంటున్నారు.

# జిల్లా ఇంటర్ విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన వి. గంగాధర్

**సూర్య కరీంనగర్**



జిల్లా ఇంటర్ విద్యాధికారిగా వి. గంగాధర్ పూర్తి అదనపు బాధ్యతలు) ను నియమిస్తూ ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. గంగాధర్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వోకేషనల్ స్టేట్ జనరల్ సెక్రటరీ విశ్వనాథరెడ్డి, మహేష్, రాజమహేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, సంపత్, తిరుపతి, రాహుల్, కరుణ, నహేదాబేగం, ప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న పురుమళ్లపై తక్షణమే వేటు వేయండి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగం పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు - పురుమళ్ల శ్రీనివాస్‌పై పీసీసీ అధ్యక్షుడికి ముఖ్యనేతల ఫిర్యాదు**

**సూర్య, కరీంనగర్**

గత నెల 28వ తేదీన కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నిర్వహించిన సన్నాహాక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమళ్ల శ్రీనివాస్ పరోక్షంగా దూషణలకు దిగిన అంశంపై ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పార్టీ పరిశీలకులు, ముఖ్యనేతల నుంచి నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు హామీ ఇచ్చారు. పార్టీ పరువు తీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. పార్టీ పరువు బజారుకు ఈడ్చే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికార ఒప్పందం చేసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ పై దూషణలకు దిగుతూ, పార్టీ పరువు తీస్తున్న పురుమళ్లను శ్రీనివాస్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కరీంనగర్ జిల్లాకు 200 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్? ముఖ్యనేతలు 200 మంది స్వచ్ఛందంగా మూకుమ్మడిగా సంతకాలు సేకరించి హైదరాబాద్ లోని గాంధీభవన్ కు తరలివెళ్లారు. వెలిచాల రాజేందర్ రావు అధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిశారు. మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పురుమళ్ల శ్రీనివాస్‌ను వెంటనే బహిష్కరించాలని, తద్వారా పార్టీని బలోపేతం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా పురుమళ్ల వ్యవహారంపై పీసీసీ అధ్యక్షుడితో సుదీర్ఘంగా చర్చించారు. గత నెల 28వ తేదీన జరిగిన సమావేశంలో పురుమళ్ల మంత్రి పొన్నంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, దూషణలు, మంత్రిపై అక్కసు వెళ్లగక్కుతున్న వైనం.. ఆయనతో పార్టీకి జరుగుతున్న నష్టం..



తదితర అంశాలను ముఖ్యనేతలు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనద్ రహమాత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పురం రాజేశం, జిల్లా గౌడ్ సంఘ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఆకుల నరసన్న నర్మదా, కోటగిరి భూమా గౌడ్, గంట కళ్యాణి శ్రీనివాస్, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, పత్తెమ్ మోహన్, మాచర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, జక్కని ఉమాపతి బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి, గడ్డం శ్రీరాములు, మాచర్ల అంజయ్య గౌడ్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బత్తిని చంద్రయ్య, అనరాసు కుమార్, కుంబాల రాజ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో సిద్దార్థ విజయ ప్రభంజనం

**సూర్య, కరీంనగర్**





కరీంనగర్ లోని స్థానిక మంకమ్మతోట, భగత్ నగర్ సిద్దార్థ విద్యా సంస్థలు పదవ తరగతి ఫలితాలలో విజయభేరి మ్రోగించారు. 109 (27%) మంది విద్యార్థులు 550 పైగా మార్కులు మరియు 179 (70%) మంది విద్యార్థులు 500 పైగా మార్కులు విద్యార్థులు సాధించారు. 584, 582, 581, 580, 579 ... అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 409 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 100% ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా 10వ తరగతి ఫలితాలలో అటు మార్కుల యుగంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా, ఇటు మార్కులు గ్రేడులలోను అత్యున్నత ఫలితాలను సాధిస్తూ వస్తుందని, ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య, కొత్తపల్లి**



ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేస్తాం అని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా శుభపరిణామం వారికి మనస్ఫూర్తిగా యావత్ తెలంగాణ, భారతదేశ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలుపుతూ... బావుపేట గ్రామం లో మోడి యొక్క చిత్రపటానికి పాల అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి .కదర్ల రతన్.సోమినేని కరుణాకర్. కడారి శ్రీనివాస్. బైరెడ్డి వంశీ. మెరుగు మల్లేశం.అరె నరేష్. ఇల్లందుల ఆనంద్.ఓరుగంటి మల్లేశం . చెన్నబోయిన శ్రీనివాస్. రాచకొండ అనిల్. పోర్తి అనిల్.అంజయ్య. నీలేష్. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ

**సూర్య, కరీంనగర్**





స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సందర్శించిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ వసుంధర దేవి ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ఫలితాలను పున: సమీక్షించారు. కళాశాల అధ్యాపకు లతో సమావేశం నిర్వహించి, తగు సూచనలు చేశారు.అలాగే బాలికల కళాశాలలో పున:చ్చరణ తరగతులను పరిశీలించి, విద్యార్థులకు తగిన మార్గదర్శకాలను అందించారు. వసుంధర దేవి గారు బాలికల జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇష్టపడి చదవాలని సూచించారు. అలాగే ఈ కళాశాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి వి. గంగాధర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నిర్మల,, డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి, నిత్య, కరుణ,మమత, ఉమాదేవి, సూపరింటెండెంట్ బల్బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుల ఆగడాలను అడ్డుకోండి

**-పోలీసులకు పిర్యాదు చేసిన బీజేపీ నాయకులు.**

**సూర్య, తిమ్మాపూర్**





నుస్తులాపూర్ పాఠశాల ఆవరణలో రాత్రి పూట సీసా లు పగులగొట్టి చిందర వందర చేస్తున్న మందుబాబుల ఆగడాలను అరికట్టే లా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శుక్రవారం ఎల్ఎండి ఎస్ఐ వివేక్ కు పిర్యాదు చేసారు. సుమారు 10 ఎకరాల ఆవరణలో ఉన్నటువంటి పాఠశాల లో చీకటి వేళ అయిందంటే చాలు మందుబాబులు పాఠశాలను అడ్డాగా చేసుకొని జల్సా మత్తులో అక్కడ ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను కూడా ధ్వంసం చేస్తున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. పోలీసులు నిఘా పెట్టి గట్టి చర్యలు తీసుకోవాలని బీజేపీ మండ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఎస్ఐ ను కోరారు.బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి సాగర్, వేల్పుల ఓదయ్య,మావురపు చందు,బొడ్డు శ్రీనివాస్కొంటు శృజన్ తదితరులు పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## హుజురాబాద్‌లో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



గ్లోబల్ షోటోకాన్ కరాటే డో ఇండియా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురా బాద్ పట్టణంలో వేసవి ప్రత్యేక కరాటే శిక్షణ తరగతులు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరాటే శిక్షణ తరగతులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్, కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణమూర్తి, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతో మందిని ఎన్ కౌంటర్ చేశారని, అందులో ఆదివాసీలు ఉన్నారని అన్నారు. ఈ ఆపరేషన్ లో ఎంతో మంది అమాయకులు మృతి చెందుతున్నారని అన్నారు. రక్తపాతం ఆపాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంపంగి అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకమే భక్తి

**-వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ**

**సూర్య, కరీంనగర్**



భగవంతుడి పట్ల నిశ్చలమైన నమ్మకమే భక్తి అని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి,వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆలయ అష్టమ వార్షికోత్సవాలలో భాగంగా చివరి రోజైనా శుక్రవారం ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని శ్రీ ఆదిశంకరాలయంలో ఆది శంకరా చార్యులకు ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆనంతరం అమ్మవారి సన్నిధిలో దుర్గాభవానీ సుందరేశుల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు వ్విశ్వాన్ని సృష్టించి నడిపే, శాసించే అజ్ఞాత శక్తే దైవం అన్నారు. భగవంతు డే సర్వోన్నతుడన్నారు. ధర్మాన్ని బోధించే సాహిత్యాన్ని పఠించాలన్నారు. మంచి ఆలోచనలు కలిగించే వేదశాస్త్ర పురాణాదులు ధర్మాన్ని భోదిస్తాయన్నారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లేర్ల శ్రీనివాస్, కైలస నవీన్, తౌడుపునూరి వేణుగోపాల్, రాచమల్ల శ్రీనివాస్, ప్రసాద్‌తోపాటు భక్తులు పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య, ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాత దివాకొండ సునీల్ రావు రత్నకుమారి దంపతులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మార్కెట్ కమిటీ చైర్మన్ మొరిగం రాజు మాజీ ఎంపీపీ దేవేందర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తిరుపతిరెడ్డి గంగాధర్ భూమ రెడ్డి రమేష్ భాస్కర్ రెడ్డి రాజిరెడ్డి విడిపి సభ్యులు లేకపోతే రెడ్డి సుధాకర్ బోర్డర్ రమేష్ రాజు నర్సయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - జిల్లాలో అధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు**

**- ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగడం శ్రేయస్కరం కాదు**

**- చిన్నపిల్లలు వృద్ధులతో ప్రయాణాలు మానుకోవాలి - తప్పనిసరి అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**1 సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగల కుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటిం చాలని సూచించారు. ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇళ్లు నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించా రు. చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసు కోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేయాలని సూచిం చారు. మంచినీళ్లు అధికంగా తీసుకోవాలని తీసుకోవాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తు వులను ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో దూర ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. ఎండలు వల్ల చర్మం పై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి డిసిపి కరుణాకర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షా నిర్వహించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పా టుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవ సరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్ష న్ల కంటే ముందు ఇరు వైపులా అవసం మైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. రహదారుల పక్కన పిచ్చి మొక్కల తొలగి ంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు , ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనా లు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజే యాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, సిఐలు, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐ. వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాలపై జిల్లా కలెక్టర్ హర్షం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 4 వ స్థానం సాధించిన జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి నందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన శుక్రవారం తన చాంబర్లో హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ పడకూడదని, ఇది ఓ దశ మాత్రమేనని, ప్రయత్నాలు కొనసాగిస్తే విజయం తప్పదని అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులను త్వరలో నిర్వహించే పరీక్షకు సన్నద్ధం చేయాలని అందుకు సరైన చర్యలు చేపట్టాలని సూచించారు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కె రాము, కో ఆర్డినేటర్లు సిహెచ్ సత్యనారాయణ, కే రాజేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో నెల రోజులపాటు పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం. ఐ.పి.యస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమ తులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించక ూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య గురుతరమైన బాధ్యత

**- కోరుట్లలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ - మల్లాపూర్ మండలంలో ఇంటర్ ఫలితాలపై అసంతృప్తి**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని,మల్లాపూర్ మండల జూనియర్ కళశాల మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన గురుతరమైన బాధ్యత అధ్యాపకులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమ



న్నారు,ప్రభుత్వ కళశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను మందలించారు,ప్రభుత్వ జూనియర్ కళశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు..విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు..అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు,సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు, ఈసమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోతే ఆందోళన చెందవద్దు

**- చోరీకి గురైన 20 లక్షల విలువగల 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరీ గురైన 102 మొబైల్ ఫోన్లు సుమారు 20 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో, ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగాఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, సిఈఐఆర్ టీం ఆర్ ఎస్సై కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్,మల్లేశంలను జిల్లా ఎస్పీ అభినందించారు.

### శ్రీ హనుమాన్ దేవాలయం లో ఘనంగా 16 వ వార్షికోత్సవ మహోత్సవం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో గల పోచమ్మ ఆలయ సమీపంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయం లో 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించిన శ్రీ హనుమాన్ సేవ సమితి. హనుమాన్ మూల విరాట్ కు 108 కలషల చే ప్రత్యేక ఫల పంచామృతాసహిత అభిషేకం హారతి ప్రసాద వితరణ. మృత్యుంజయ హోమం నవగ్రహా గాయత్రి అష్టలక్ష్మి హోమం నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం ఈ మహోత్సవం లో ఆలయ సేవ సమితి సభ్యులు హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పోరండ్ల గ్రామస్థుల ఆందోళన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి పోరండ్ల గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన పడిగెల మల్లారెడ్డి నిన్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా ఇందుకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రూరల్ సిఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు చేపడతామని వివరించారు.

## కుల గణనతోనే సామాజిక న్యాయం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు గ్రామంలో బీర్పూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో జనాభా లెక్కల తో పాటు కులగణన చేయాలని బిల్లు చేయడం స్వాగతించదగ్గదని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడానికి స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ధర్మపురి అరవింద చిత్రపటాలకు గురువారం రోజున పాలాభిషేకం చేశారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కులగణనను చేపడుతుందన్నారు.సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సైతం అభివృద్ధి ఫలాలు అందినప్పుడే దేశం అన్నిరంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో నరేంద్ర మోడీ దేశ ప్రజలందరి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు నరసయ్య, బిజెప నాయకులు ఘర్షకుర్తి రమేష్, శ్రీపతి రమేష్, ఒగుల అజయ్, మామిడిపల్లి లింగన్న, బందారి రవి, ఉయ్యాల స్వామి, భూమేష్, నగేష్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు బాలికల ప్రవేశం కొరకు అడ్మిషన్లు ప్రారంభించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అప్లై చేసుకోవాలనుకునే బాలికలు తుంగూరు గ్రామంలో కోల్వాయి రోడ్డు అంబేద్కర్ విగ్రహం దగ్గరలో ని కేజీబీవీ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వారి ఆధార్ కార్డును తీసుకొని సంప్రదించగలరని తెలిపారు. కేజీబీవీ పాఠశాలకు సంబంధించి ఇతర వివరాల కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు 8008299004, సిబ్బంది 9652089553, 8374990831, లలో సంప్రదించగలరని తెలియజేశారు. బాలికలకు అన్ని రకాల హాస్టల్ వసతితో అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వం పేద బాలికలకు ఉచిత విద్య అందించాలని బీర్పూర్ మండలం లో బాలికల హాస్టల్ తో పాఠశాలను ఏర్పాటు చేశారు. బీర్పూర్ మండలంలో బాలికలు చుట్టుపక్కల గ్రామాల బాలికలు హాస్టల్లో ఉండి చదువుకోవాలనుకునే వారికి ఇదొక మంచి అవకాశం. ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన విద్యానందిస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం ద్వారా అందిస్తున్న అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాలలో విద్యార్థినిలు వినియోగించుకోగలరని తెలియజేశారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల జాబితా తెలపండి

**- పన్నెండు గ్రామాల్లో భగీరథ నీటి సమస్య**

**- పారిశుద్ధ్య పనుల్లో నేను పాల్గొన్నాల్నా: ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య మల్లాపూర్**



ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల జాబితాను పేర్లతో సహా గ్రామపంచాయతి కార్యాలయాల్లో అతికించాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండల స్థాయి అధికారులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో పలురకాలుగా ఆరోపణలు ఉన్నాయని క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా పరిశీలించాకే ఎంపిక చేసిన వారి జాబితాను అన్ని గ్రామాల ప్రజలకు తెలిసేలా గామపంచాయితి కార్యాలయాల్లో అతికించాలని ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండ నిర్వర్తించాలని అన్నారు. మండలంలోని పన్నెండు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సమస్య వుందని వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో చెట్లు నరికివేత కు గురువతున్నాయి. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కార్యదర్శులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతీ కార్యదర్శి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని లేదంటే నేను పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నాల్న అప్పటికైన వెనువెంటనే పనులు చేపడతారా..? అని అన్నారు. సమస్యలను సకాలంలో పరిశీలించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపిడివొ శశి కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ,ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

### న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర కౌన్సిల్ చేస్తున్న కృషి అభినందనీయం

**సూర్య -కోరుట్ల**



న్యాయవాదుల హక్కుల రక్షణ కోసం ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంలో, న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ అమలు చేస్తున్న వివిధ పథకాలు ఉపకారాలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని బార్ అసోసియేషన్ లో కౌన్సిల్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడా రు. అనంతరం బార్ అసోసియేషన్ తరఫున ఆయనను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వైరి విజయ్ కుమార్ ,ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్ ,చిలువేరి రాజశేఖర్ ,చింత కింది ప్రేమ్, గోని సదానంద్ నేత అంబాల నాగ నిర్మల ,ఫసియుద్దిన్, సుతారి నవీన్ ,రాజశేఖర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఉద్యోగాల గని గా మారాలి

**-నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే మా లక్ష్యం -జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు పత్రాల అందజేత**
**-సింగరేణి ఉజ్వల భవిష్యత్ కు శ్రమతో కూడిన అడుగులు పడాలి -ఇతర రంగాల్లోకి సింగరేణి విస్తరణ**
**-సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామకాల్లో వయోపరిమితి పెంపు లబ్ధిదారులకు**
**-ఉద్యోగ పత్రాల అందజేత కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గని గానే కాక వేల మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. మన ముందు తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసిన వాళ్లం అవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సీఎండీ వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూ ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని, నిబంధనలతో, శ్రమతో కూడిన అడుగులు వేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో శుక్రవారం సాయంత్రం ఆయన సింగరేణి కారుణ్య నియామకాల వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల లబ్ధి పొందిన వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన ఎదుట దీనిపై తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 సంవత్సరాల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి



ఉద్యోగాలు లభించే అదృష్టం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని, కనుక సింగరేణి కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ పూర్తి పని గంటలు పనిచేస్తూ కంపెనీని కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు దీనిని ఒక వారసత్వంగా అందించాలన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినం జూన్ 2వ తేదీన పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షల మందికి ఉపాధి లభించే బృహత్ పథకంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ సీఎండీ నేనావత్ బలరాం మాట్లాడుతూ...సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోపరిమితి సడలింపుకు అంగీకరించి, అనేక కుటుంబాల్లో వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయం అని, దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి సహకరిస్తుందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా 5000 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో ఏ బొగ్గు సంస్థల్లో లేని విధంగా సింగరేణిలో వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచడం కూడా ఇక్కడ నే సాధ్యమైంది అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కృషి చేయని విధంగా భట్టి విక్రమార్క మల్లు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరో ఆరు గనులు.. 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి, పర్సనల్) కొప్పుల వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ , జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవిత నాయుడు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-1 లో తగ్గిన బొగ్గు ఉత్పత్తి

**-స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిత్యం యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు -ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 పరిధిలోని బొగ్గు గనులు గడిచిన ఏప్రిల్ మాసంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పలు కారణాల రిత్యా సాధించలేకపోయాయని ఆ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో 4,06,400 టన్నులకు బొగ్గు ఉత్పత్తికి గాను 2,06,439 టన్నులతో 51 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. బొగ్గు రవాణా విషయంలో మాత్రం నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక్కడి సి.హెచ్.పి నుండి 4 రేకుల (ఒక రేకుకు 59 రైల్వే వ్యాగన్లు) బొగ్గు రవాణాను చేయడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల పేరు భవిష్యత్తులో 5 రేకుల బొగ్గు



రవాణా చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో బొగ్గు ఉత్పత్తి తగ్గిందని, అదనంగా 20 శాతం ఓవర్ బర్డెన్ (మట్టి) తీసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిడికె-11 వ బొగ్గు గని లో అదనంగా మరో కంటిన్యూఎస్ మైనర్ యంత్రాన్ని ప్రవేశపెట్టి బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిఎం వివరించారు. అండర్ గ్రౌండ్ బొగ్గు గనుల్లో ఇసుక కొరత కారణంగా కొంత ఉత్పత్తి తగ్గిన భవిష్యత్తులో ఆ కొరత లేకుండా సమృద్ధిగా ఇసుకను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, రాబోయే నెలల్లో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను పూర్తి చేస్తామని చెప్పారు. రామగుండం ఏరియా-1 పరిధిలో నివసిస్తున్న సింగరేణి కార్మికులకు, వారి కుటుంబాలకు, ప్రభావిత గ్రామాల ప్రజల సంక్షేమ విషయంలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిత్యం నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, ఏ.సి.ఎం.ఓ డాక్టర్ అంబిక, అధికారులు ఆంజనేయులు, డి.కిరణ్ బాబు, వరప్రసాద్, జితేందర్ సింగ్, బీమా, రవీందర్ రెడ్డి, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర శిక్షణ ఎస్సై గా స్వాతి

**సూర్య గంగాధర**

గంగాధర మండలం పోలీస్ స్టేషన్ శిక్షణ ఎస్సై గా నెల రోజుల పాటు బాధ్యతలు శుక్రవారం తీసుకున్నారు. శిక్షణలో భాగంగా నెలరోజులపాటు పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహించనునట్లు తెలిపారు.



## ఇంద్ర సేన యూత్ ఆధ్వర్యంలో
# అజీమ్ జన్మదిన వేడుకలు

**సూర్య మెట్పల్లి**



మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే ఐజేయు) ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు ఇంద్ర సేన యూత్ ఉపాధ్యక్షుడు అమ్ముల పవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పొట్ట రేవంత్, చిటిమెల రాకేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, ఖుతుబ్ జాని, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాపులు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి
**- ఉప్పుల ఆంజనీ ప్రసాద్**

**సూర్య రామడుగు.**



కాపులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం లీగల్ సెల్ కమిటీ మెంబర్ ఉప్పుల అంజనీ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలం షానగర్ గ్రామంలోని వరలక్ష్మి కళ్యాణమంటప వేదికలో మండల మున్నూరు కాపు సంఘం ఐక్యవేదిక కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాపులను ఉద్దేశించి అంజని ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర దేశ రాజకీయాల వరకు సామాజికంగా ఆర్థికంగా కాపులు ఎదగాలని వారి పిల్లల ఉన్నత విద్య వైద్యం కోసం ప్రతి ఒక్క కాపు కృషి చేయాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మున్నూరు కాపులను సత్కరించి మండలం కమిటీ తీర్మానం కుల సంఘాల భవనాలు విద్యార్థుల బాగోగుల పై చర్చించుకోవడం జరిగింది. అదేవిధంగా గెలిచాల గ్రామానికి చెందిన పూదా రి తిరుపతి రామడుగు మండల మున్నూరు కాపు భవన నిర్మాణాని కోసం ఐదు లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం మండల సమన్వయకర్త కోల రమేష్ సైన్ల నర్సింగ్గం తోట సత్యనారాయణ మోడీ రవీందర్ బక్క శెట్టి నరసయ్య తోట కృష్ణ కర్ణాకర్ కొత్త అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్

**సూర్య మెట్పల్లి**



రాష్ట్రం లోని న్యాయవాదుల అందరి సంక్షేమం కోసమే తెలంగాణ బార్ కౌన్సిల్ ఉందని బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ సందర్శించారు. న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ గూర్చి కొత్తగా ఎఐబీఈ పాస్ అయినా వారితో పాటు, మిగతా సీనియర్ న్యాయవాదులు కూడా ప్రతి ఐదు సంవత్సరాలు కోసం రెన్యూవల్ చేసుకోవాలన్నారు. 35 సంవత్సరాలు లోపు గల న్యాయవాదులు అందరూ వెల్ఫేర్ ఫండ్ చెల్లించి భవిష్యత్ లాభలకి అర్హత పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, కాల్చరల్ కార్యదర్శి యం. సుమలత, అడిషనల్ పిపి చెర్లపల్లి ఆనంద్ గౌడ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నర్సాగౌడ్, శేఖర్, గంగాధర్, గోపి, వెంకటేష్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో ప్లంబర్ మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసం ఉండే గజ్జల శ్రీనివాస్ (45) వృత్తిరీత్యా ప్లంబింగ్ పనులు చేస్తుంటాడు. శుక్రవారం సుభాష్ నగర్ లోని ఓ బిల్డింగ్ నందు ప్లంబింగ్ పనులు చేయడానికి వెళ్ళి గోడకు మేకును కొట్టుచుండగా గోడ లోపల గల కరెంటు వైర్ తగిలి విద్యుత్ షాక్ తగలడంతో కింద పడగా తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమార్తె వైష్ణవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు.

# రామగుండం లో పరిపాలన గాడి తప్పింది

**-ప్రభుత్వ అధికారులను టార్గెట్ చేస్తూ మాట్లాడటం సరికాదు -రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలో పరిపాలన గాడి తప్పిందని అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురి చేయడం రామగుండం చరిత్రలో ఇదే ప్రథమం అయి ఉండవచ్చునని ఇక్కడి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది అనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు మరిచిపోవడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. ప్రభుత్వ అధికారులు అంటే వారు ఎవరి ఆధీనంలో పనిచేస్తున్నారో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని, ఇంకా ప్రతిపక్ష హోదాలోనే ఆ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వాధికారులు దౌర్జన్యం చేస్తే ఊరుకునేది లేదు, ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులను, వ్యాపారస్తులను బెదిరింపులు, అడ్డంకులు సృష్టిస్తే రాజ్ ఠాకూర్ వారికి అండగా ఉంటారని స్వయంగా ఎమ్మెల్యే మీడియా సమావేశంలో



మాట్లాడడం లో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుండి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అంతర్గాం మండలానికి చెందిన తహశీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి పంపించడం జరిగిందని, ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన జిల్లా వైద్యాధికారిణి ని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం చూస్తుంటే ఇక్కడ జాఫర్ జమానా మళ్లీ రాబోతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యుల పై దాడి చేయించి ఇక్కడ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ, డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత కలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే నని, ఇప్పుడు ఈ మెడికల్ కళాశాల ద్వారా వేలాది మంది పేదలు నిత్యం ఉచితంగా వైద్య సేవలు పొందడం గర్వంగా ఉందని అన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి రెడ్డి, నూతి తిరుపతి, పిల్లి రమేష్, జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావణ్, గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్, దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఓ హత్య కేసు నిందితుల మధ్య గొడవ

**-చివరికి ప్రధాన నిందితుడి పై కత్తితో దాడి**

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని ప్రశాంతి నగర్ లో 2021 లో జరిగిన బండారి మొగిలి హత్య కేసులో నిందితుల మధ్య మాట మాట పెరిగి చివరికి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తిరుపతి, మరో ఇద్దరు నిందితులు రాజశేఖర్, రాజేష్ వారి కేసుకు సంబంధించిన అంశాలను మాట్లాడుకునేందుకు శుక్రవారం ప్రశాంతి నగర్ లోని తిరుపతి ఇంటి వద్దకు వెళ్లారు. మాట్లాడుతుండగానే వారి మధ్య ఏం గొడవ జరిగిందో తెలియదు గానీ రాజశేఖర్, రాజేష్ ఇద్దరూ వారి వద్ద ఉన్న కత్తితో తిరుపతిపై మూడు చోట్ల దాడి చేశారు. తీవ్ర రక్త గాయాలు అయిన తిరుపతిని కుటుంబ



సభ్యులు, స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య, సెంటినరీ కాలనీ:** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జూన్-02 వ తేదీ వరకు నెరవేర్చాలని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నెల 04వ తేదీన కరీంనగర్ లో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని రామగిరి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం మదిరాజ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ని తారక్ హోటల్ లో జరుగబోయే తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్



టేబుల్ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఉద్యమకారులు, ఉద్యమ మహిళలు, కవులు, కవయిత్రులు, కళాకారులు, ప్రజా సంఘాలు, నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అందరూ సకాలంలో వచ్చి సంఘీభావం తెలియ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కదార కళాధర్ రెడ్డి, రామగిరి మండలం అధ్యక్షురాలు నూనె మల్లీశ్వరి, కమాన్పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామి, కార్యదర్శి కొలిపాక రాజ్యలక్ష్మి, కీర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశ్వర స్వామి భక్తోత్సవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి భక్తోత్సవం( కళ్యాణం) అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి



సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే స్వామి వారి కళ్యాణం వేదపండితులు కృష్ణమాచారి, సత్యనారాయణ , ఉపేందర్ ల మంత్రోచ్చారణల మధ్య అత్యంత కన్నుల పండుగగా జరిపించారు. హోమ పూజ చేసిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లు నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

**సూర్య పాలకుర్తి.**

యాక్సిడెంట్లు నివారణ విషయంలో పోలీసులు తమ వంతు ప్రయత్నాలను తీసుకోవడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. చాలా రోజులుగా రద్దీగా ఉండే ప్రాంతాలలో మూలములకు



ప్రాంతాల వద్ద ఎస్సై స్వామి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు సదును వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని కొత్తపల్లి గ్రామంలో యాక్సిడెంట్లు నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

## ఉన్నత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య రామడుగు**





గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అధిరోహించడానికి కృషి ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి అన్నారు.ఈ సందర్భంగా రామడుగు మండలం వ్యతిరే అల్ఫోర్స్ లో రెండవ దశ ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్ష విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందిపుచ్చుకోవడం జరిగింది. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సంయుక్తంగా నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 80 మంది ఎంపిక కావడం జరిగింది. వారి నిర్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించే అందుకే విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఇలాంటి అవకాశాలను విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను ఇలా ప్రోత్సాహం కల్పించడం దానితోపాటు వారికి వసతులు కల్పిస్తూ ముందుకు పంపిస్తున్న ఆల్ఫా విద్య సంస్థల చైర్మన్ నరేందర్ కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ఐదు సంవత్సరాల వరకు ఇలా కొనసాగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు నరేందర్ రెడ్డి. రామడుగు తాసిల్దారు రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు వేగవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకుల ధర్నా




**సూర్య కోనరావుపేట**

కోనరావుపేటమండలంలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కోనరావుపేట ఎక్స్ రోడ్ వద్ద బైటాయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 40 రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు సజావుగా సాగడం లేదని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసి రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం బస్తాలు ఉండడం తో మిల్లర్లు తరుగు పేరిట క్వింటాల కొద్దీ కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షంలో అన్నదాతలు నష్టపోయారని, కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైస్ మిల్లులకు దిగుమతి చేయాలని అన్నారు. అలాగే సన్నరకం ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. రైతు బంధు, రుణమాఫీ లాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకుని ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమం లో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ మహేష్ యాదవ్, డైరెక్టర్ సత్యనారాయణ రావు,మాజీ సర్పంచులు కేంధే గంగాధర్, మంతెన సంతోష్, కదిరే శ్రీనివాస్,మండల రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ గోగురి ప్రతాప్ రెడ్డి,రమణ రెడ్డి, మందాల శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్, పర్శరాములు గౌడ్, నాగుల రాజు, శివతేజ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని గోపాలరావుపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియో థెరపీ ఆసుపత్రిని చొప్పదండి



ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కరీంనగర్ జిల్లా కేంద్రానికివెళ్లే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతంలోని ఏర్పాటు చేసిన ఈ ఫిజియోథెరపీ ఆసుపత్రిలో గోపాల్రావుపేట్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ జిట్టవేణి తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ పిండి సత్యం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జువ్వాజి హరీష్ మాజీ ఎంపీటీసీ మద్ది శ్యాంసుందర్ కాంగ్రెస్ నాయకులుమంజల రాములు గౌడ్ రేణిగుంట బాపు రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓసీపీ-2 విస్తరణ భూసేకరణ కు పూర్తి కావచ్చిన సర్వే

## -పోలీసుల పహారాలో....

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టు విస్తరణ భూసేకరణ శుక్రవారం దాదాపుగా పూర్తి కావచ్చింది. బుధవారం పేట గ్రామ పరిధిలోని 88 ఎకరాల వ్యవసాయ భూమికి 28/6/2023 సింగరేణికి రిక్వెస్ట్ పెట్టగా తేదీ: 14/3/2024 న ప్రిలిమినరీ నోటిఫికేషన్ (పి.ఎన్), 29/6/2024న ప్రిలిమినరి డిక్లరేషన్ పూర్తి అయ్యింది. సింగరేణి యాజమాన్యం 2023 ఏప్రిల్ లో రూ. 12 కోట్లను సింగరేణి భూసేకరణ అధికారి వద్ద డిపాజిట్ చేసింది. ఓసీపీ -2 ప్రాజెక్ట్ 2029 వ సంవత్సరం వరకు నడవాలంటే, భూసేకరణ త్వరగా పూర్తి కావాలి. దిన...దిన గండంగా ఈ ప్రాజెక్టు బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పవచ్చు. ఈ క్రమంలో గత నెలలో భూసేకరణకు వెళ్లిన సింగరేణి అధికారిపై నిర్వాసితులు దాడి చేశారని రామగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. దీంతో నిర్వాసితులు సమావేశమై భూమి ఇవ్వాలని తేల్చి చెప్పారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 15 రోజుల క్రితం సమావేశమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో భూమి తీసుకోవాలని నిర్ణయించారు. సింగరేణి సంస్థ పోలీసు బలగాలతో గ్రామాన్ని ముట్టడించారు. సింగరేణి, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగిరి తహసీల్దార్ పి.సుమన్, రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య,. సింగరేణి డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ జెట్టి తిరుపతి, ఆర్ఐ కె.మహేష్, గడ్డం రవిశంకర్, జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ లు ఆకుల శ్యామల, చందుపట్ల మణిదీప్ రెడ్డి, మండల సర్వేయర్ నాగండ్ల రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న యుపిఎస్సి - సిఎస్ఏటి శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూన్5న యూపిఎస్సీ-సిఎస్ఎటి శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపిఎస్సి %-% సిఎస్ఎటి 2026 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని,ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు అందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల రూపాయలకు మించకూడదని తెలిపారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల లోని సాధారణ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల దరఖాస్తులు ఆన్‌లైన్ https://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా మే 24 లోపు స్వీకరిస్తామని అన్నారు.యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) శిక్షణ కోసం స్ర్కీనింగ్ టెస్ట్ పరీక్ష జూన్ 5న ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడుతుందని, ఇతర వివరాలకు ఆన్‌లైన్ www.cet.cgg.gov.in/tmreis వెబ్సైట్ లో ఈ మెయిల్ directormsccc-ctelangana@gmail.com ఫోన్ నెం. 040-23236112 లో పని దినాలలో సంప్రదించాలని జే.రంగా రెడ్డి తెలిపారు.

## డిఎంహెచ్ఓను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లక్ష్మీ నగర్ స్వతంత్ర చౌక్ లోని మమత హాస్పిటల్లో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్నను చంపుతామని బెదిరించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అద్యక్షుడు మంథని చందు, పెద్దపల్లి మండల ఇంచార్జి ఆంబాల నరేష్, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేకంగా లింగనిర్ధారణ చేస్తున్న హాస్పటల్ చీకటి బాగోతం బయటపెట్టి స్కానింగ్ సెంటర్ సీజ్ చేసి పంచనామా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్న తరుణంలో డిఎంహెచ్ఓపై దాడికి పాల్పడిన డాక్టర్ ఎం. నాగిరెడ్డి, డాక్టర్ బంగి అనిల్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిలపై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని, లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ల నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ఏం.ఉదయ్ కుమార్ శుక్రవారం విధులలో చేరారు. ఆయన జగిత్యాల కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ప్రిన్సిపాల్ డా.బులుసు విష్ణువర్ధన్ ని కలిసి విధులలో చేరగా స్థానిక అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ లో ఈఈఈ విభాగం లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా.కె.శ్రీనివాస్ ను జగిత్యాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా బదిలీ చేశారు.

## సన్న వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలి

**- మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 15 రోజులు గడిచినప్పటికీ సన్న వడ్లు మాత్రం ఇంకా తూకం వేయడం లేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సన్న వడ్ల కాంటాలు ప్రారంభం అయ్యే విధంగా చూడాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మండల కేంద్రంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి సందర్శించి కాంటాలు జరుగుతున్నాయా లేదా అని రైతుల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న వడ్ల కాంటాలు ప్రారంభించలేదని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని, అందుకని కేంద్రాన్ని సందర్శించానన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇంకా సన్న వడ్లు మాత్రం కొనుగోలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వమే యాసంగిలో సైతం సన్నవడ్లు సాగు చేస్తే బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతులు పెద్ద మొత్తంలో సన్నవడ్లు సాగు చేశారని పంట దిగుబడి కూడా బాగానే వచ్చిందన్నారు. గత వారం రోజులుగా ఈదురుగాడుపులతో వర్షాలు వస్తున్నాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సన్న వడ్లు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని త్వరితగతిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసే విధంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడేపు రాజు, కర్ణాకర్, ఇబ్రహీం, కుమార్ ,రమేష్, మల్లయ్య రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన దేశవ్యాప్త కుల గణనను స్వాగతిస్తున్నాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా బిఎస్ పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి చేస్తున్న డిమాండ్ కు తలవొగ్గి దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బివిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాజేష్, రామగిరి మండల అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేష్, సీనియర్ నాయకులు ఏటా సంపత్, తదితరులు పాల్గోన్నారు.

## 10వ తరగతి విద్యార్థులను అభినందించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల కు చెందిన 10వ తరగతి విద్యార్థులను శుక్రవారం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అభినందించారు. రామగిరి మండలం లో టాపర్ గా నిలిచిన మేకల మార్కెట్ అధ్యక్షులు ఒర్రె సురేష్ కూతురు ఒర్రె సాహితి(584) మార్కులు, చిప్ప సాత్విక(581), పెయ్యల మాన్విత(578) అత్యధికంగా మార్కులు సాధించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి బుద్దుల తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ పనులు ప్రారంభించిన కాంప్లెక్స్ హెచ్ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సివిల్ పనులను కాంప్లెక్స్ హెచ్ఎం తూము శోభన్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బుర్రి శ్యామ్, ఉపాధ్యాయులు కనకం స్వామి, దేవేందర్ లు పాల్గొన్నారు.

## విధులలో చేరిన వెల్ఫేర్ జిఎం జివి కిరణ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ వెల్ఫేర్ జిఎం గా జివి కిరణ్ కుమార్ శుక్రవారం విధులలో చేరారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఈఎస్ఐ నుంచి బదిలీపై వచ్చారు. ఆయన మర్యాదపూర్వకంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఏం), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి మరియు పా), ఎల్.వి. సూర్యనారాయణ(ఆపరేషన్స్)లను కలిశారు. అదే విధంగా ఎజిఎం మురళీధర్ రావు కార్పొరేట్ ఈఈ సెల్ లో విధులలో చేరారు.

## కాకర్లపల్లి గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డి.ఎల్.పి.ఓ

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం కాకర్లపల్లి గ్రామపంచాయతీని డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్ కుమార్ శుక్రవారం రోజు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా గ్రామపంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి,గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు. శేగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కి తగు సూచనలు జరిచేసి, వైకుంఠ ధామం మరియు నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట మరియు నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. గ్రామపంచాయతీ లో ఇంటిటింకి తిరిగి గ్రామపంచాయతీ యొక్క పారిశుధ్య పనుల నిర్వహణ మరియు చెత్త సేకరణ పై ప్రజలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల పంచాయతీ అధికారి, సంబంధిత పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీకొని పంచాయతీ కార్మికుడు మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితం గ్రామంలో సైకిల్‌పై రోడ్డు దాటుతున్న పంచాయతీ కార్మికుడు ఎడేళ్ల నర్సయ్య(55) ను వేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామపంచాయతీ వర్కర్ గా పని చేస్తున్న నర్సయ్య విధినిర్వహణలో భాగంగా పనులు చేసుకుని సైకిల్ పై రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. మృతునికి భార్య లక్ష్మి, కొడుకు రాజశేఖర్ ఉన్నారు. మృతుని కొడుకు రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ కి మూడు కోట్ల నిధులు విడుదల

**జమ్మికుంట సూర్య**

జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు గాను మున్సిపల్ సెక్రటరీ టి. కే. శ్రీదేవి మూడు కోట్ల నిధుల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 100% ,వసులు చేసి, మొదటి స్థానం సాధించినందుకు గాను, జమ్మికుంట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం లభించిందని ఇందుకు ప్రోత్సాహంగా పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్లు పూర్తి చేయాలని కమిషనర్ అయాజ్ ను, సిబ్బందిని ఆదేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పని చేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్ లతో మున్సిపాలిటి ఆదాయం సమకూర్చే వాటికి, అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్, ఆర్.ఓ వాణి, మున్సిపల్ అధికారులు మహేష్, బిల్ కలెక్టర్ మొగిలయ్య, పాషా, కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా బంద్ కు పూర్తి మద్దతు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాశ్మీర్ పహల్గాం లో జరిగిన హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ రామగిరి మండలంలో శుక్రవారం బీజేపీ రామగిరి మండల శాఖ మరియు హిందూ పరిషత్ మండలంలో బంద్ కు పిలుపు నివ్వగా రామగిరి పట్టణం లోని మరియు వివిధ గ్రామాల్లో అన్ని రకాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ యొక్క బంద్ వలన పట్టణంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మరియు బిజెపి నాయకులు ఈ యొక్క బంద్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ యొక్క బంద్ కు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంపూర్ణ మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి మరియు వ్యాపార యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువులలో ఐక్యత భావం పెంపొందుతుందని, ఇప్పటికైనా హిందువులంతా ఏకతాటిపై ఉండాలని అన్నారు. దేశంలోని హిందువుల పైన దాడి జరిగితే ప్రతి ఒక్క హిందువు ఖండించాల్సిన అవసరం ఉందని మరియు పాకిస్తాన్ లాంటి దేశంలోని వివిధ మతాలకు చెందిన వారు హిందువులపై దాడి చేస్తే ప్రతి ఒక్క హిందువు స్పందించి వారిని తరిమి కొట్టాలని హిందువు కి హిందువే తోడుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి నాయకులు కొత్త కమలాకర్, ఇరుగురాళ్ల సంపత్, సిరారపు వెంకటేష్, చిదురాల శివ, గసిరెడ్డి నాగరాజు, రేణిగుంట్ల విజయ్, నరేష్, మునుగోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం..

**సూర్య మెట్‌పల్లి:-**

తన జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచాడు.పట్టానికి చెందిన మహ్మద్ అజీమ్ మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధానకార్యదర్శి మహ్మద్ అజీమ్ శుక్రవారం ఉండగా వినూత్నంగా తన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భావించి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద డివైడర్ ల మధ్య మొక్కను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. నేటి యువత జన్మదినం, వివాహ వార్షికోత్సవం లాంటి వేడుకలకు దుబారా ఖర్చులు చేయకుండా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్, సహాయ కార్యదర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్, కుర్ర రాజేందర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాష, ఏనుగందుల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

**సూర్య రామడుగు**

గత రెండు రోజుల క్రితం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో రామడుగు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ జరిగింది. పాఠశాలలో 12 మంది విద్యార్థులకుగాను 12 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణత సాధించారు. నునుగొండ రితిక 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి రామడుగు మండలంలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానం సాధించింది. తేజస్విని 538 మనీషా 528 లావణ్య 522 మార్కులుసాధించినారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి లక్ష్మిపాఠశాల ప్రధానోపాధ్యాయులుదీటి పద్మజ ఉపాధ్యాయులు శైలజ కళా ప్రపూర్ణ జ్యోతి కిషన్ శ్రీనివాస్ సర్వర్ శ్రీనివాసరెడ్డి దేవేందర్ తల్లిదండ్రులుఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకుశాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా మేకల ప్రశాంత్ - ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేష్**

**సూర్య రామడుగు**

రామడుగుమండలం కొరుటపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ మాజీ సర్పంచ్ మన్నె దర్శన్ ఉపాధ్యాయులు మేకల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా అంబేద్కర్ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మన్నె కిషన్ చందర్ కమిటీ సలహాదారునిగా మేకల విజేందర్ అధ్యక్షులుగా మేకల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ ఉపాధ్యక్షులు (1)చిలుముల హరీష్ (2) మేకల కిరణ్ కోశాధికారి సుమన్ కార్యదర్శి మేకల అభిషేక్ జాయింట్ సెక్రెటరీ రవితేజ సహాయ కార్యదర్శి గడ్డం రాజు కార్యవర్గ సభ్యులుగా దాసరి సుధీర్ కుమార్ కనకం సతీష్ గుడిసే శ్రీకాంత్ కలిగేటి శ్రీకాంత్ వడ్లూరి మహేష్ మన్నే విక్రం గోల్కొండ సంతోష్ మేకలవినికుమార్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు..

## బైక్ చోరీలను ఛేదించిన పోలీసులు.

**సూర్య పాలకుర్తి.**

బసంత నగర్ పోలీసులు మండలంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న బైక్ దొంగతనాలు రాకెట్ ను ఛేదించారు. బసంత నగర్ కు చెందిన కొంతమంది యువకులతో పాటు అంతర్గామ కు చెందిన మరి కొంతమంది ఒక ముఠాగా ఏర్పడి ఈ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పి.ఏం.నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య,రాయికల్**

జన గణన తో పాటు,బీసీ ల కుల గణన ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించిన సందర్భం గా రాయికల్ మండల, పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోపారపు ఆసన్న మాట్లాడుతూ భారత దేశంలో జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టడం ప్రజానీకానికి ఎంతో హర్షనీయమైనదని అన్నారు.ఈ సందర్భంగా ఓబీసీలకు ఉన్నత అవకా శాలు లభించే అవకాశం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పిఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,అన్నవేణి వేణు, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కుంబోజి రవి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సూరతాని భాగ్యలక్ష్మీ,కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యంరెడ్డి,కురుమ నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్,మాజీ అధ్యక్షులు ఆసరి మల్లేష్,ఉపాధ్యక్షులు కునరపు భూమేష్,కడర్ల శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,కార్యదర్శి సామల సతీష్,చంద రమేష్, బీజేవైఎం నాయకులు సాయి రాజ్ గౌడ్,రవి కిరణ్, కొక్కు రాజు,దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్,కార్యదర్శి రాజేష్, అందె శంకర్,భూత్ అధ్యక్షులు అందే శంకర్,దాసరి సంతోష్,కురుమ ప్రేమ్ రెడ్డి,సంజీవ్,అల్లె నర్సయ్య, కైరాం సుదర్శన్,డిష్ రెడ్డి,సురేందర్,అజయ్ చింతల, పాలెపు చందు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**- రైతుల పై బిజెపి ,బీఆర్ఎస్ నాయకుల కపట ప్రేమ**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**

కేంద్రం జనాభా లెక్కలతో పాటు కుల గణన నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ విజయం గా అభివర్ణిస్తూ శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ జోడో యాత్ర లో అన్ని రాష్ట్రాల ప్రజల జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని, జనాభా లెక్కల ద్వారా అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వస్తే,జనాభా, బిసికులగణన చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బిసి కులగణన చేశామని ఈఘనత రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని బిజెపి బీఆర్ ఎస్ పార్టీ రైతులు లేని రైతు ధర్నా పేరిట రోడ్ల మీదకి వచ్చి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు.రైతులు పండించిన చివరి ధాన్యపు గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి నందు గౌడ్,గొట్టే రుక్మిణి,మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, అజీమ్ పాషా,లింబయ్య, ప్రభాకర్ రెడ్డి,మల్లేశం,నాయకులు గోపాల్, నాలుక సత్యం, జగిడి బాపురెడ్డి, కర్రోళ్ళ భాస్కర్,మంతెన మల్లేశం, సదానందం, యూత్అధ్యక్షుడు బండి ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జి పాకాల వినయ్ గౌడ్ ,ప్రదీప్ ,అతికం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.




## డిఎంహెచ్ఓ విధులకు ఆటంకం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విధులకు ఆటంకం కల్పించి భయభ్రాంతులకు గురిచేసిన గోదావరిఖనికి చెందిన మమత హాస్పిటల్ యాజమాన్యం వైద్యులు సిబ్బంది పై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపెల్లి ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇది నిర్వహణలో భాగంగా ఈ నెల 26న డిఎంహెచ్వో అన్న ప్రసన్న కుమారి గోదావరిఖనిలోని మమతా హాస్పిటల్ ను తనిఖీ చేయగా అనుమతి లేని స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే నేపథ్యంలో హాస్పటల్ వైద్యులు నాగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అడ్డుపడి బెదిరించారని వారితోపాటు ఆసుపత్రి సిబ్బంది కూడా బెదిరించారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు మహంకాళి స్వామి, అతని అనుచరులు, హాస్పిటల్ యజమాన్యం, రిసెప్షనిస్ట్ ఆనంద్ ద్వారా అధికారినిపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ, పెద్దపల్లి అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ సంకంపల్లి లక్ష్మయ్య, కట్కూరి సందీప్, కొంకటి లింగమూర్తి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల కన్వీనర్లు బుసెల్లి నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన చేసి చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కుల గణన చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ భారత జోడోయాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన రాహుల్ గాంధీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీన వర్గాలు బాగుపడతాయని ఆలోచన చేశారని తెలిపారు. కేవలం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోనే కాకుండా దేశం మొత్తంలో కుల గణన జరిగినప్పుడే బలహీన వర్గాలకు బాగుపడతాయని దేశం మొత్తం కులగనన చేయాలని కేంద్రాన్ని నిలదీశారని గుర్తు చేశారు. కేంద్రం జనగణన తోపాటు కులగణన నిర్ణయం తీసుకోవడంలో రాహుల్ గాంధీ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలో కులగణన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్ దరువుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి**

**సూర్య గంగాధర**

అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.21 లక్షల 16 వేల 500 ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ గాంధీ పోరాటం, రేవంత్ రెడ్డి ఆలోచనతోనే కేంద్రం దేశ వ్యాప్తంగా కుల గణన నిర్ణయం

- ఇది కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్.

- చెక్కుల పంపిణీ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య - కథలాపూర్ 02

రాష్ట్రంలో కుల గణన చేసి దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు జై భీం జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో దేశంలో ఉన్న అసమానతలను తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారని, దానికనుకులంగానే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేయడం జరిగిందని అన్నారు. అసెంబ్లీ లో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా



మార్చి షెడ్యూల్ లైన్ లో చేర్చాలని కోరామని తెలిపారు. రాహుల్ గాంధీ పోరాటం, రేవంత్ రెడ్డి ఆలోచన తోనే కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయాలని సంకల్పించిందని పేర్కొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినోద్ కుమార్, ఎంపీవో రాజశేఖర్, డిటీ శ్రీనివాస్, ఆర్ ఐ నాగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, తొట్ల అంజయ్య,అజీమ్, నాగరాజు, వెలిచాల సత్య నారాయణ, కల్లెడ గంగాధర్, పిడుగు తిరుపతి రెడ్డి,గోపిడి ధనంజయ రెడ్డి, పులి హరి ప్రసాద్,వర్ధినేని లింగా రావ్, అకుల సంతోష్, రాధ కృష్ణ, న్యావ నంది శేఖర్, ఆకుల శంకర్, చారి, నరేష్ చారి, మ్యాదర వేణి రాజు, ముదామ్ శేఖర్, పాల నవీన్, ముద్రకోల అనిల్, గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, గుమ్ల పురం తుక్కయ్య, బాలే నీల కంఠం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా ఇందిరమ్మ ఇండ్లు

- చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలు. - బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు ఎనగందుల శ్రవణ్ కుమార్

సూర్య చిగురు మామిడి

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో చోటు లభించని ప్రజలతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేసిన బిఎస్పి మండల పార్టీ అధ్యక్షుడు ఎనగందుల శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న కార్యకర్తలను వదిలేసి నిన్న మొన్న పార్టీలు మార్చుకుంటూ వచ్చి ఒక్క సంవత్సరం కాంగ్రెస్ జెండా మోయంగానే వారికే కాంగ్రెస్ పార్టీలో పదవులు, వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సుందరగిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల



తీరు. సుందరగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో కలకలం రెండు గ్రూపులుగా విడిపోయి నువ్వా నేనా అంటూ పోటీ పడుతున్న కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వంలో పోటీ పక్కన పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు అన్యాయం జరుగుతుందని 5 ఎకరాలు 10 ఎకరాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఎలాంటి భూమి లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూపులుగా విడిపోయి మీకు మీరు పట్టింపు చూపడం సరికాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుసగుసలు, ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు ఇప్పటివరకు అందని కాంగ్రెస్ కార్యకర్తలు ఎందరో ఉన్నారు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పేద ప్రజలను మళ్లీ సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల శ్రీనివాస్, వంతడుపుల రాజ కొమురయ్య, కక్కర్ల రాజయ్య, వంతడుపుల శ్రీనివాస్, జేరిపోతుల శ్రీనివాస్, వంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను నిలువుల మోసం చేసింది

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...

సూర్య కరీంనగర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పరమాన్నం పెడతామని , నేడు అందరికీ పంగనామాలు పెడుతుందని , 16 నెలల్లో ఏ ఒక్క హామీని , 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను నిలువుల మోసం చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం కరీంనగర్ జిల్లా ప్రబారి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం రోజున కరీంనగర్లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ ఆధ్వర్యంలో యువ మోర్చా ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో కోతలు కోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక



ఎగవేతలను మొదలుపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని ఏ వర్గాన్ని విడిచిపెట్టకుండా అందరికీ అన్ని ఇస్తామని , అందర్నీ ఆదుకుంటామని మాయమాటలు చెప్పి మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల భృతి ఇస్తామని, వారి నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రజాపాలనలో అప్లికేషన్ , మీ సేవలో అప్లికేషన్, గ్రామసభల్లో అప్లికేషన్ లు పెట్టుకో వాలని కాంగ్రెస్ సర్కార్ ప్రజలను గోస పెట్టింది తప్ప ప్రజలకు న్యాయం చేసిందేమిలేదన్నారు. ముఖ్యంగా ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయకపోవడం వల్ల, కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు శశిధర్ రెడ్డి, శ్రీరాముల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,సంపత్, అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్, ప్రదీప్,శివారెడ్డి, బండి సాగర్,వినయ్, వంశీకృష్ణ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి

- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.

సూర్య తిమ్మాపూర్

గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీ లకు కూలీ డబ్బులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు. మన్నెంపల్లి శివారు పొగాకులపల్లి నుండి రామకృష్ణ కాలనీ వరకు జరుగుతున్న మట్టి రోడ్ ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు.మూడు వారాలుగా చేసిన పనులకు కూలీ డబ్బులు రావడం తెలపగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు అధ్యక్షులు పేర్కొన్నారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు కూలీలకు మజ్జిగ పాకెట్ల ను పంపిణీ చేసారు.బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్,గుంటి శ్రీధర్,వేల్పుల ఓదయ్య, మోతే నారాయణ,దుర్గుంటి శేఖర్ రెడ్డి,సిద్ద శ్రీనివాస్, పాములగారి రాజ్ కుమార్,కామెర వెంకటేష్,నాంపెల్లి కొమురయ్య, నిమ్మనగొట్టు అంజయ్య, రామంచ నర్సయ్య, రాజయ్య,ఎలుక జ్యోతి పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో పి.ఎం.నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య,రాయికల్



జన గణన తో పాటు,బీసీ ల కుల గణన అర్దినెన్సును కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించిన సందర్భం గా రాయికల్ మండల, పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోపారపు ఆసన్న మాట్లాడుతూ భారత దేశంలో జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టడం ప్రజానీకానికి ఎంతో హర్షనీయమైనదని అన్నారు. ఈ సందర్భంగా ఓబీసీలకు ఉన్నత అవకాశాలు లభించే అవకాశం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పిఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,అన్నవేణి వేణు, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోదుగం శ్రీకాంత్ రెడ్డి, కుంబోజి రవి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సూరతాని భాగ్యలక్ష్మీ,కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యంరెడ్డి,సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్,మాజీ అధ్యక్షులు ఆసరి మల్లేష్,ఉపాధ్యక్షులు కునరపు భూమేష్,కడర్ల శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,కార్యదర్శి సామల సతీష్,చంద రమేష్, బీజేవైఎం నాయకులు సాయి రాజ్ గౌడ్,రవి కిరణ్, కొక్కు రాజు,దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్,కార్యదర్శి రాజేష్, అందె శంకర్,భూత్ అధ్యక్షులు అందె శంకర్,దాసరి సంతోష్,కురుమ ప్రేమ్ రెడ్డి,సంజీవ్,అల్లె నర్సయ్య, కైరాం సుదర్శన్,డిష్ రెడ్డి,సురేందర్,అజయ్ చింతల, పాలెపు చందు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

- రైతుల పై బిజెపి ,బీఆర్ఎస్ నాయకుల కపట ప్రేమ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

సూర్య కోనరావుపేట



కేంద్రం జనాభా లెక్కలతో పాటు కుల గణన నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ విజయం గా అభివర్ణిస్తూ శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ జోడో యాత్ర లో అన్ని రాష్ట్రాల ప్రజల జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని, జనాభా లెక్కల ద్వారా అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వస్తే,జనాభా, బిసికులగణన చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బిసి కులగణన చేశామని ఈఘనత రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని బిజెపి బీఆర్ ఎస్ పార్టీ రైతులు లేని రైతు ధర్నా పేరిట రోడ్ల మీదకి వచ్చి రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు.రైతులు పండించిన చివరి ధాన్యపు గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి నందు గౌడ్,గొట్టే రుక్మిణి,మార్కెట్ డైరెక్టర్లు వెంగళ వెంకన్న, అజీమ్ పాషా,లింబయ్య, ప్రభాకర్ రెడ్డి,మల్లేశం,నాయకులు గోపాల్, నాలుక సత్యం, జగిడి బాపురెడ్డి, కర్రోళ్ళ భాస్కర్,మంతెన మల్లేశం, సదానందం, యూత్అధ్యక్షుడు బండి ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జి పాకాల వినయ్ గౌడ్ ,ప్రదీప్ ,అతికం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

సూర్య ఎండపల్లి

సంజీవని హాస్పిటల్ మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపు ను ఎండపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంజీవని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హఫీజ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ మేడి కవర్ హాస్పిటల్ సౌజన్యంతో ధర్మారం సంజీవిని హాస్పిటల్ 16 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, నూతన భవనంలో మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 04 ఆదివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ క్యాంపులో గుండె సంబంధిత వ్యాధుల వైద్యులు అనీష్ పబ్బా ఆధ్వర్యంలో ఈసీజీ, టుడి ఏకో అన్ని రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని ఉచిత ఓపి సదుపాయం ఉంటుందని తెలిపారు.

# పిల్లల జీవితాల్లో క్రీడలు మార్పుకు నాంది

## - జడ్జి పిబి కిరణ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

బాల్యంలో పిల్లల జీవితాల్లో విద్య, క్రీడలు అనేక మార్పులు తెస్తాయని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని, అందువల్ల వారిలో స్నేహ భావము, నాయకత్వ లక్షణాలు, మరొకరితో సమన్వయం చేసుకోవడం తగ్గుతుందని అన్నారు. విద్యాభ్యాస సమయంలో కేవలం పుస్తకాల పురుగు లాగా ఉండకుండా క్రీడల పట్ల ఆసక్తి ఉంటే శరీర దృఢత్వంతో పాటు మానసిక వికాసం లభిస్తుందని అన్నారు. క్రీడలు వారిలో అనేక మార్పులకు నాంది పలుకుతాయని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటి పిల్లల్లో మార్పుల కోసం వేసవి క్రీడా శిబిరం లాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. దీనివల్ల పిల్లల్లో మంచి భావాలు పెరుగుతాయని, మంచి



భావాలు కలిగిన పిల్లలు పెద్దవారైతే మంచి పౌరులుగా మారుతారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి సెలవులలో వృధాగా గడపకుండా క్రీడా శిబిరంలో చేర్పించాలని ఆయన సూచించారు. హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం లో తమ పిల్లలకు క్రీడలను నేర్పుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయన్నారు. సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టిక్ వల్ల భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడతాయని అన్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి క్రీడా ఉచిత శిక్షణ శిబిరానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో తమ పిల్లలకు వారికి నచ్చిన ఆసక్తి ఉన్న క్రీడలలో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటిని ప్రజల సహకారంతో సుందర పట్టణంగా తయారు చేయడం జరుగుతుందని, ఇంతే కాకుండా పిల్లలను సైతం సెలవుల్లో వారిలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని బయటికి తీసుకొని రావడానికి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ రిటైర్డ్ ఎంఈఓ రామ్ కిషన్ రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ నవీన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య, సలహాదారు కొన్ని రాజిరెడ్డి, ట్రస్మా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈ సాంబరాజు, వాకర్స్ మాజీ అధ్యక్షులు గోవర్ధన్, వేముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో హాకీ, కబడ్డీ, ఫుట్ బాల్, కరాటే, వాలీబాల్, ఖో ఖో, క్యారం, అథ్లెటిక్స్ మొదలైన అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి.

## - తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి

**సూర్య, కరీంనగర్**

ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుం టున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి




తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయ ులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయ ులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఒడెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన జవ్వాజి హరీష్

**సూర్య, రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో శుక్రవారంరైతు వేదికలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ చేతులమీదుగా సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వివిధ అనారోగ్యం కారణాలతో 72 మందికి సీఎంఆర్ కోసం దరఖాస్తు చేసుకోగా రూపాయలు 17 లక్షల 72,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాట్లాడుతూసి ఎం ఆర్ ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదలఆరోగ్యానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శగౌడ్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ర శీను మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గ్రామ శాఖల అధ్యక్షులు రవీందర్ బాపరాజు లక్ష్మీనారాయణ పోచయ్య సంజీవ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం..

**సూర్య, మెట్‌పల్లి:-**



తన జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచాడు.పట్టానికి చెందిన మహ్మద్ అజీమ్ మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధానకార్యదర్శి మహ్మద్ అజీమ్ శుక్రవారం ఉదగా వినూత్నంగా తన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భావించి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద డివైడర్ ల మధ్య మొక్కను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. నేటి యువత జన్మదినం, వివాహ వార్షికోత్సవం లాంటి వేడుకలకు దుబారా ఖర్చులు చేయకుండా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సూద్, సహాయ కార్యదర్శి పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్, కుర్ర రాజేందర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాష, ఏనుగందుల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

**సూర్య, రామడుగు**



గత రెండు రోజుల క్రితం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో రామడుగు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ జరిగింది. పాఠశాలలో 12 మంది విద్యార్థులకుగాను 12 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణత సాధించారు. నునుగొండ రితిక 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి రామడుగు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానం సాధించింది. తేజస్విని 538 మనీషా 528 లావణ్య 522 మార్కులుసాధించినారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి లక్ష్మిపాఠశాల ప్రధానోపాధ్యాయులుదీటి పద్మజ ఉపాధ్యాయులు శైలజ కళా ప్రపూర్ణ జ్యోతి కిషన్ శ్రీనివాస్ సర్వర్ శ్రీనివాసరెడ్డి దేవేందర్ తల్లిదండ్రులుఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకుశాలువాలతో ఘనంగా సన్మానించారు.

# అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా మేకల ప్రశాంత్ - ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేష్

**సూర్య, రామడుగు**





రామడుగుమండలం కొరుటపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ మాజీ సర్పంచ్ మన్నె దర్శన్ ఉపాధ్యాయులు మేకల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా అంబేద్కర్ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మన్నె కిషన్ చందర్ కమిటీ సలహాదారునిగా మేకల విజేందర్ అధ్యక్షులుగా మేకల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ ఉపాధ్యక్షులు (1)బిలుముల హరీష్ (2) మేకల కిరణ్ కోశాధికారి సుమన్ కార్యదర్శి మేకల అభిషేక్ జాయింట్ సెక్రెటరీ రవితేజ సహాయ కార్యదర్శి గడ్డం రాజు కార్యవర్గ సభ్యులుగా దాసరి సుధీర్ కుమార్ కనకం సతీష్ గుడిసె శ్రీకాంత్ కలిగేటి శ్రీకాంత్ వద్దూరి మహేష్ మన్నే విక్రం గోల్కొండ సంతోష్ మేకలవినికుమార్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు..

# బైక్ చోరీలను ఛేదించిన పోలీసులు.

**సూర్య, పాలకుర్తి.**



బసంత నగర్ పోలీసులు మండలంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న బైక్ దొంగతనాలు రాకెట్ ను ఛేదించారు. బసంత నగర్ కు చెందిన కొంతమంది యువకులతో పాటు అంతర్గాం కు చెందిన మరి కొంతమంది ఒక ముఠాగా ఏర్పడి ఈ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ఏసీపీ గజ్జి కృష్ణ శు క్రవారం బసంత నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం బసంత నగర్ కు చెందిన తుంగ శ్యామ్, చింత గింజ సిద్ధార్థ, అంతర్గాం కు చెందిన తోకల సిద్దార్ల తోపాటు మరో ముగ్గురు మైనర్ యువకులు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆరు లక్షల రూపాయల విలువ గల ద్విచక్ర వాహనాలను వీరు అపహరించడం జరిగిందని పోలీసు ఉన్నతాధి కారులు వివరించారు. తుంగ శ్యామ్, తోకల సిద్ధార్థ అరెస్టు చేయడం జరిగిందని చింతకిందిసిద్ధార్థ పరారీలో ఉన్నాడని డీసీపీ కరుణాకర్ పేర్కొన్నారు. చట్ట ప్రకారం మైనర్ల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. చాలా రోజులు జరుగుతున్న ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేయడంలో ఎస్సై స్వామి స్టేషన్ కు చెందిన ఇతర సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారని అభినందించారు.

# అనర్హుల పేర్లతోనే రాచపల్లి ఇందిరమ్మ ఇండ్ల జాబితా

**- ఊర్లో ఉండని వాళ్ళ పేర్లను కూడా చేర్చిన కమిటీ - కమిటీని మేము ఎన్నుకున్నామా అంటున్న గ్రామ ప్రజలు**

**- అధికారులు చేయాల్సిన పనిని వీళ్లు చేయడమేంటని ప్రశ్నిస్తున్న ప్రజలు??**

**- కమిటీపై తీవ్ర ఆగ్రహంలో గ్రామ ప్రజలు - ఈ విషయమై ప్రణవ్ బాబును నిలదీస్తామంటున్న గ్రామ ప్రజలు**

సూర్య, ఇల్లందకుంట

రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిజమైన లబ్ధిదారులను అధికారులు కాకుండా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ పేరుతో వారికి వారే కమిటీగా ఏర్పడి, వాళ్లకు నచ్చిన వారి పేర్లతోనే జాబితా తయారు చేయడం ఏంటని రాచపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రణవ్ బాబును ప్రశ్నిస్తున్నారు?? గ్రామ ప్రజలమైన మేము ఇందిరమ్మ కమిటీని ఎన్నుకున్నామా?? మరి వారికి లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారాన్ని ఎవరిచ్చారని ప్రశ్నిస్తున్నారు? రేవంత్ సర్కార్ ఆదేశాలతో ఆ మధ్యనే అధికారులు సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎన్నుకొని జాబితాను తయారు చేసే మధ్యలో వీరి పెత్తనం ఏంటని? కనీస విషయ పరిజ్ఞానం లేని వీరు అధికారుల కంటే గొప్పవారా అని ప్రశ్నిస్తున్నారు? ఈ ఇందిరమ్మ లిస్టు గ్రామంలో ఒక వ్యక్తి కను సన్నల్లోనే జరిగిందని, ఆయన గురించి మాకు తెలుసు అని, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రతిపక్షాలకు సపోర్ట్ చేసిన చరిత్ర ఆయనదని, మనుషులను బురిడీ కొట్టించడంలో, డబుల్ గేమ్ ఆడటంలో నిష్ణాతుడని, ఆయన అవసరాలకు ఎవరిని ఎలా వాడుకోవాలో అలా వాడుకుంటాడని, అలాగే కాంగ్రెస్ పార్టీని వాడుకుంటుందని, ఒక క్రమశిక్షణ, నిబద్ధత, స్పష్టత ఆయనలో లేవని, ఆయనను ముందు పెడితే కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ఉన్నవారు సైతం ఓటు వేయరని, ఆయన గ్రామంలో తనకు ఎంతో ఉందని ప్రణవ్ బాబును సైతం బురిడీ కొట్టిస్తున్నాడని, అది త్వరలోనే రామన్న స్థానిక ఎన్నికలలో అర్థమవుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయమై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చొరవ తీసుకొని రాచపల్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో నిష్పక్షపాతంగా నిజమైన అర్హులకు లబ్ధి చేకూరే రీతిలో ఎంపిక ప్రక్రియను అధికారుల చేత జరిగేలా చేసి, కేవలం అర్హులకే మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చేయాలని ప్రాధేయ పడుతున్నారు.

# పాకిస్తాన్ చిత్ర పటాలను రోడ్డు పై అంటించి నిరసన

**- మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ బిజెపి మండల అధ్యక్షులు**

సూర్య కొత్తపల్లి,కరీంనగర్ రూరల్.

నగునూరు గ్రామం వద్ద రాయపట్నం వెళ్లే ప్రధాన రహదారిపై పాకిస్తాన్ చిత్రపటాలను రోడ్డుపై అంటించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ హిందువులే లక్ష్యంగా హత్యలు , హిందూ స్త్రీలపైమానభంగాలు, దేశంలో హిందువుల ఆస్తుల లక్ష్యంగా పశ్చిమ బెంగాల్లో దాడులు చేస్తుంటే స్పందించలేని ఈ కాంగ్రెస్ పార్టీ.. అందరికీ లక్ష్యంగా మారుతూ ఉన్న హిందువులు ఇటు ముస్లిం తీవ్రవాదులకు, భారతదేశంలోని సెక్యులర్ పార్టీలుగా చలామణి అవుతున్న సిపిఐ ,సిపిఎం విదేశీ నిధులతో జీవితం వెల్లదిస్తు హిందూ ముసుగులో ఉన్న సెక్యులరిస్టులు దేశంలో అటు బంగ్లాదేశ్ లో జరుగుతున్న హిందువుల హత్యాకాండను ఎక్కువ రోజులు కూడా నిరసన తెలుపని, విమర్శించలేని వారు మానవ హక్కుల ఉల్లంఘన పేరుతో ఈ దేశంలో ఉగ్రవాదులకు నక్సలైట్లకు అండగా నిలుస్తున్నారు. ఇలాంటి వారిని చూసి నేటి హిందూ సమాజం చీదరించుకుంటుంది వీరందరికీ గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి ప్రపంచ దేశాలు కూడా జమ్మూ కాశ్మీర్



పహల్గాం లో జరిగిన సంఘటనను హిందూ సమాజం పై దాడి గానే భావిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ , పహల్గాం లో జరిగిన దాడికి కారణమైన ఉగ్రవాదులను పాకిస్తాన్ పెంచి పోషిస్తూ భారతదేశంలో హిందువులే టార్గెట్ గా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి భారతదేశం పైకి పంపిస్తున్నారు.. అందులో భాగంగా జమ్మూ కాశ్మీర్లో పహల్గాం సందర్శనకు వెళ్లిన హిందువులపై చేసిన దాడే జమ్మూ కాశ్మీర్లో హిందువులపై దాడులు జరగడం ఒక క్రమ పద్ధతి ప్రకారం లక్ష్యం ప్రకారం జరుగుతున్నాయి గతంలో 5 లక్షల మంది హిందూ పండిట్ల ఊచకోత మరువలేనిది యావత్ హిందూ సమాజం మేల్కొనకపోతే వచ్చే పౌర సమాజం జీవించి మనుగడ సాగించే పరిస్థితి వాతావరణం ఉండదు. కావున హిందూ జాతి ఏకతాటిపై కులాల కుంపట్లు చీల్చుకుంటూ భాషా ప్రాంతం తెగలు ధనిక పేద వర్గం అంటూ తోటి హిందువులపై వివక్ష చూపెట్టకుండా దేశంలో ఏ హిందూపై ఎక్కడ జరిగిన నాపై జరిగినట్లే అని భావించి రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయాలి లేదంటే కొన్ని సంవత్సరాలలోనే ఈ సమాజం ఈ జాతి ఈ ధర్మం ఈ విధముల చేతిలో ఇకనైనా ఐక్యంగా ఉంటూ దాడులను ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకిస్తాన్ జెండా చిత్రపటాలను రోడ్డుపై అతికించి నిరసన తెలియజేస్తూ హిందుస్థాన్ జిందాబాద్ - పాకిస్తాన్ ముర్దాబాద్ పాకిస్తాన్ ప్రేమికులు ఈ దేశం నుండి మళ్ళీ వెళ్ళిపోవాలి అంటూ నినాదాలు చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దాసరి రమణారెడ్డి. మండల నాయకులు గాండ్ల గోపాల్ గుర్రం కమలాకర్ రెడ్డి, మల్లెత్తుల దేవేందర్, రాజిరెడ్డి,వేల్పుల శ్రీనివాస్, ఎండీ అఫ్రోజ్ ,బిజెపి నాయకులు దావూ నరసయ్య, తుంటి లచ్చయ్య,ఆవుల రాజు, వడ్లకొండ శ్రీనివాస్, సాయిల్ల వినయ్, దావూ శేఖర్ భూమి రెడ్డి, జటంగి నాగరాజు, అమరేందర్ రెడ్డి, రాజేశం, అరవిందు, శ్రీనివాస్,వినయ్,ప్రవీణ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ కి మూడు కోట్ల నిధులు విడుదల

జమ్మికుంట సూర్య



జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు గాను మున్సిపల్ సెక్రటరీ టి. కే. శ్రీదేవి మూడు కోట్ల నిధుల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 100% ,వసులు చేసి, మొదటి స్థానం సాధించినందుకు గాను, జమ్మికుంట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం లభించిందని ఇందుకు ప్రోత్సాహంగా పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్ల పూర్తి చేయాలని కమిషనర్ అయాజ్ ను, సిబ్బందిని ఆదేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పని చేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్ లతో మున్సిపాలిటి ఆదాయం సమకూర్చే వాటికి, అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్, ఆర్.ఓ వాణి, మున్సిపల్ అధికారులు మహేష్, బిల్ కలెక్టర్ మొగిలయ్య, పాషా, కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కులగణన నిర్ణయంతో బీసీలకు న్యాయ్యం.

**- బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్...**

సూర్య రామడుగు



లిరామడుగు మండల కేంద్రంలో బిజెపిమండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.లి ఈ సందర్భంగా మోడీ రవీందర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేస్తాం అని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా శుభపరిణామం వారికి మనస్ఫూర్తిగా యావత్ తెలంగాణ భారతదేశ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షుడు కాడే నర్సింగమ్,బద్దం లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు కట్ట రవీందర్, జిత్తవేణి అంజిబాబు, యువ మోర్చా మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేష్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు సెంటి జితేందర్, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్,మండల యువ మోర్చ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,బూత్ కమిటీ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, ఉత్తేమ్ కనుకరాజు,దైవల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి**

సూర్య గంగాధర



అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.21 లక్షల 16 వేల 500 ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరకంటి కరుణాకర్ ,సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య జమ్మికుంట



జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన అంటే జనాభా లెక్కల సమయంలో ప్రజల కులాల వారిగా సమాచారాన్ని సేకరించడం అని, దేశంలోని వివిధ కులాల సమూహాల పంపిణీ, సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందనిఅన్నారు, నేటికీ మన దేశంలో అక్కడక్కడా కుల వివక్ష ఉందని దానిని రూపుమాపేందుకు ఈ కులగణన ప్రజల్లో అవగాహన కల్పించి దోహదపడుతుంది అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన సరిగా లేదని, తప్పుల తడక ఉందని ఎద్దేవా చేశారు ఈకార్యక్రమంలో మోతె స్వామి, ఇటుకాల స్వరూప, కేశ స్వరూప, గంగాభవాని, కైలాసకోటి గణేష్, యగ్గని చందు, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, మోదం రాజు, ముకుందా సుధాకర్, అప్పాల రవీందర్, కురిమిల్ల అశోక్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్ధి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## వంటకం రెస్టారెంట్ ప్రారంభం

సూర్య కరీంనగర్

కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో నూతనంగా ఏర్పాటు చేసిన వంటకం రెస్టారెంట్ ను నేడు మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, బిగ్ బాస్ విన్నర్ నిఖిల్ తో కలిసి రెస్టారెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చని అందించి శాలువాతో సత్కరించారు.అనంతరం అతిథులు రెస్టారెంట్ ను ప్రారంభించి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ విన్నర్ నిఖిల్ మాట్లాడుతూ..మా స్నేహితులు ఏర్పాటుచేసిన ఈ వంటకం రెస్టారెంట్ లో అన్నిరకాల వెరైటీ ఫుడ్ ఇక్కడ లభించనున్నదని ఈ రెస్టారెంట్ ను కరీంనగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ.. ముఖ్యంగా బేజా ఫ్రై,మటన్ బిర్యానీ, చికెన్ పలావ్, లత్తోపాటు, అనేక రకాలైన ఫుడ్ ఇక్కడ దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తోపాటు బిగ్ బాస్ విన్నర్ నిఖిల్, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం ఉపాధ్యక్షులు నందెల్లి మహిపాల్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్రావు, దిండిగాల మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నందెల్లి రమ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్, రెస్టారెంట్ నిర్వాహకులు.. నందెల్లి అవినాష్, మరియు వారి బృందం పాల్గొన్నారు.

